మీ గళం..మా కళం...

# నమస్తే హైదరాబాద్

NAMASTHE HYDERABAD | తెలుగు దిన పత్రిక | RNI No: APTEL/2012/45237

| రంగారెడ్డి | శుక్రవారం | 19-09-2025 | సంపుటి : 14 | సంచిక :104 | పేజీలు :8 | వెల : 3 రూ |
|---|---|---|---|---|---|---|
| RangaReddy | Friday | 19-09-2025 | Volume :14 | Issue:104 | Pages:8 | Cost : 3 |


విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ
విశేష ప్రజాధరణ పొందుతున్న
నమస్తే హైదరాబాద్
తెలుగు దిన పత్రికకు
తెలంగాణ రాష్ట్రంలోని అన్ని
జిల్లా, మండల కేంద్రాలలో
విలేకరులు కావలెను.

సీనియర్‌లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం
Ph: 9912580066

## బ్రిటీష్ హైకమిషనర్‌తో సీఎం రేవంత్ భేటీ.



**హైదరాబాద్, సెప్టెంబర్ 18 (నమస్తే హైదరాబాద్)** భారత బ్రిటిష్ హైకమిషనర్ లిండీ కామెరాన్‌తో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు (గురువారం) జూబ్లీహిల్స్ నివాసంలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా యూకే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందించే చెవెనింగ్ స్కాలర్ షిప్ కో-ఫండింగ్ ప్రాతిపదికన తెలంగాణ మెరిట్ విద్యార్థులకు ఇచ్చేందుకు లిండీ కామెరాన్ అంగీకరించారు. ఎడ్యుకేషన్, టెక్నాలజీ సంబంధిత రంగాల్లో సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు ముఖ్యమంత్రికి బ్రిటిష్ హైకమిషనర్ వివరించారు.యూకే యూనివర్సిటీలలో చదువుకునే తెలంగాణ విద్యార్థుల సౌకర్యార్థం హైదరాబాద్ నుంచి అక్కడి యూనివర్సిటీలు ఆపరేట్ చేసేలా చూడాలని ముఖ్యమంత్రి కోరారు. ఈ సందర్భంగా తెలంగాణలో తీసుకురాబోతున్న కొత్త ఎడ్యుకేషన్ పాలసీ డ్రాఫ్ట్‌ను కూడా బ్రిటీష్ హైకమిషనర్‌కు సీఎం రేవంత్ వివరించారు.రాష్ట్రంలోని ప్రభుత్వ ఉపాధ్యాయులు, ప్రొఫెసర్లకు ట్రైనింగ్ అందించేందుకు బ్రిటిష్ హైకమిషనర్ సుముఖత వ్యక్తం చేశారు. మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధిలో బ్రిటీష్ కంపెనీలు భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి కోరారు. జీసీసీ, ఫార్మా, నాలెడ్జ్, అకాడమీ విభాగాల్లో పెట్టుబడులకు ముందుకు రావాలని సీఎం కోరగా.. అందుకు బ్రిటీష్ హైకమిషనర్ సానుకూలంగా స్పందించారు. ఈ సమావేశానికి డిప్యూటీ హైకమిషనర్ హైదరాబాద్ గారెత్ విన్ ఓవెన్ , పొలిటికల్ ఎకానమి అడ్వైజర్ నళిని రఘురామన్, సీఎం స్పెషల్ సెక్రటరీ అజిత్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి హాజరయ్యారు.

# రాహుల్ ఆరోపణలు స్పందించిన బీజేపీ



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 18 (నమస్తే హైదరాబాద్)** ఎన్నికల సంఘంపై కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలపై బీజేపీ తీవ్రంగా స్పందించింది. రాహుల్ ఆరోపణలకు మాజీ కేంద్రమంత్రి, బీజేపీ ఎంపీ అనురాగ్ ఠాకూర్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. ప్రెస్‌మీట్ పెట్టి మరీ రాహుల్ ఆరోపణలు తోసిపుచ్చారు. ఎన్నికల్లో ఓడిపోయి.. ప్రజల చేత పదే పదే తిరస్కరించబడిన నేత రాహుల్ గాంధీ అని ఎంపీ అనురాగ్ ఠాకూర్ సెటైర్లు వేశారు. రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ దాదాపు 90 ఎన్నికల్లో ఓడిపోయిందని పేర్కొన్నారు.కేంద్ర ఎన్నికల సంఘం (సీఈసీ)పై లోక్‌సభలో ప్రతిపక్ష నేత, ఎంపీ రాహుల్ గాంధీ వరుసగా ఆరోపణలు చేస్తున్నారు. ఆ క్రమంలో సీఈసీపై గురువారం సైతం రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలు గుప్పించారు. ఈ నేపథ్యంలో బీజేపీ ఎంపీ అనురాగ్ ఠాకూర్ న్యూఢిల్లీలో స్పందించారు. రాహుల్ గాంధీలో నిరాశ నిరంతరం పెరుగుతోందన్నారు. రాజకీయ ఆరోపణలను తన ఆభరణంగా రాహుల్ మార్చుకున్నారని వ్యాఖ్యానించారు. సీఈసీపై చేసిన ఆరోపణలను నిరూపించమని ప్రశ్నించమన్నప్పుడల్లా.. ఆయన వెనుదిరిగి పారిపోతున్నారంటూ ఎద్దేవా చేశారు.ఆరోపణల నేపథ్యంలో అఫిడవిట్ ఇవ్వమని అడిగితే.. రాహుల్ వెనక్కి తగ్గుతారన్నారు. రాఫెల్, చౌకీదార్ చోర్ పై నిరాధారమైన ఆరోపణలు చేయడం అలవాటుగా మారిందంటూ రాహుల్ గాంధీపై బీజేపీ ఎంపీ అనురాగ్ ఠాకూర్ నిప్పులు చెరిగారు. పదే పదే తప్పుడు వాదనలు చేసి.. చివరకు క్షమాపణలు చెబుతారంటూ రాహుల్ వ్యవహార శైలిని ఈ సందర్భంగా బీజేపీ ఎంపీ అనురాగ్ ఠాకూర్ ఎండగట్టారు.

ఇంతకీ ఏం జరిగిందంటే..

కేంద్ర ఎన్నికల సంఘంపై కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ మరోసారి ఆరోపణలు గుప్పించారు. గురువారం న్యూఢిల్లీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. 2023 ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీకి పట్టున్న ప్రాంతాల్లో ఓట్లను తొలగించారని విమర్శించారు. నకిలీ లాగిన్లు, ఫోన్ నెంబర్లు వినియోగించి ఓటర్ ఐడీలను తొలగించారని ఆరోపించారు.

ఈ ప్రక్రియ రాష్ట్రం వెలుపల నుంచి సాగిందని తెలిపారు. ఈ ఓట్ల తొలగింపు ప్రక్రియను ప్రత్యేక సాఫ్ట్‌వేర్ వినియోగించి చేస్తున్నారన్నారు. ఇదంతా ప్రతిపక్ష పార్టీలకు ఓట్లు వేసే వారిని లక్ష్యంగా చేసుకుని జరుగుతుందంటూ రాహుల్ గాంధీ మండిపడ్డారు. ఈ నేపథ్యంలో రాహుల్ వ్యాఖ్యలపై బీజేపీ ఎంపీ అనురాగ్ ఠాకూర్ పై విధంగా స్పందించారు.

## తెలంగాణ విలీనంలో కాంగ్రెస్ చేసిందేమీ లేదు..

**హైదరాబాద్, సెప్టెంబర్ 18 (నమస్తే హైదరాబాద్)** తెలంగాణను భారత్‌లో తామే విలీనం చేశామంటూ పీసీసీ ప్రెసిడెంట్ మహేషగౌడ్ మాట్లాడుతున్నారని, అయితే కాంగ్రెస్ చేసిందేమీ లేదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. భారత్‌లో తన సంస్థానాన్ని సెప్టెంబరు 17న విలీనం చేస్తానని అప్పటి ముస్లిం రాజు ప్రకటించారని, అయినప్పటికీ ఆపరేషన్ పోలో పేరుతో భారత సైన్యాన్ని ఇక్కడికి రప్పించడంతో ఎంతోమంది చనిపోయారని అన్నారు. బంజారాహిల్స్ తెలంగాణ జాగృతి ప్రధాన కార్యాలయంలో తెలంగాణ విలీన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం జనగాం ప్రాంతానికి చెందిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధులు ఎంకే మొయినుద్దీన్‌ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ సెప్టెంబరు 17 తెలంగాణ విలీన దినోత్సవమేనని స్పష్టం చేశారు.విమోచన దినోత్సవమంటూ ఫెడరల్ స్ఫూర్తికి వ్యతిరేకంగా బీజేపీ కార్యక్రమాలు నిర్వహిస్తుందని, తెలంగాణ చరిత్రను వక్రీకరిస్తూ మత విద్వేషాలు రెచ్చగొడుతుందన్నారు. మోదీ మీద ప్రేమ లేకపోతే తప్పుడు ప్రచారం ఆపాలంటూ



సీఎం రేవంత్‌రెడ్డి కేంద్రానికి లేఖ రాయాలని ఆమె డిమాండ్ చేశారు.


## రీజనల్ రింగ్ రోడ్డు అలైన్‌మెంట్‌పై కేటీఆర్ ఏమన్నారంటే...

**వికారాబాద్ జిల్లా, సెప్టెంబర్ 18 (నమస్తే హైదరాబాద్)** రీజనల్ రింగ్ రోడ్డు అలైన్‌మెంట్‌పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు స్పందించారు. రీజనల్ రింగ్ రోడ్డు అలైన్‌మెంట్‌ను రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఎందుకు మారుస్తోందని ప్రశ్నల వర్షం కురిపించారు. అలైన్‌మెంట్‌ను మార్చి రోడ్డు నిర్మాణం చేపడితే మరో లగచర్ల ఘటన రిపీట్ అవుతుందని వికారాబాద్ కలెక్టర్ ప్రతీక్ జైన్‌ను హెచ్చరించారు కేటీఆర్. గతంలో ఆమోదించిన రీజనల్ రింగ్ రోడ్డు నిర్మాణం అలైన్‌మెంట్‌ని మార్చి సర్వే నెంబర్లను ప్రకటించింది రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అయితే, గతంలో నిర్మించ తలపెట్టిన మార్గంలో పెద్ద ఎత్తున ప్రభుత్వ భూములు ఉండటంతో అలైన్‌మెంట్‌ను మార్చింది కాంగ్రెస్ ప్రభుత్వం. అలైన్‌మెంట్ మార్పుతో రైతులు భారీగా భూములు కోల్పోతున్నారు. ఈ విషయంపై వారం రోజులుగా వివిధ పద్ధతుల్లో నిరసన వ్యక్తం చేశారు అన్నదాతలు. అధికారులు తమను పట్టించుకోవడం లేదని కేటీఆర్‌ను కలిశారు మోమీన్‌పేట మండల గ్రామాల రైతులు. అనంతరం కలెక్టర్ ప్రతీక్ జైన్‌తో ఫోన్‌లో మాట్లాడారు కేటీఆర్. పేద రైతుల భూములను గుంజుకొని వారికి అన్యాయం చేస్తే మరో లగచర్ల ఘటన చోటు చేసుకుంటుందని కలెక్టర్‌ను హెచ్చరించారు కేటీఆర్. అయితే, కలెక్టర్‌ను హెచ్చరించిన వీడియో వికారాబాద్ జిల్లా వాట్సాప్ గ్రూపుల్లో హల్‌చల్ చేస్తోంది.



## రాంగోపాల్ వర్మపై కేసు నమోదు

**హైదరాబాద్, సెప్టెంబర్ 18 (నమస్తే హైదరాబాద్)** సంచలన దర్శకుడు రాంగోపాల్ వర్మపై కేసు నమోదు అయ్యింది. రిటైర్డ్ ఐపీఎస్ అంజనా సిన్హా ఇచ్చిన ఫిర్యాదుతో రాయదుర్గంలో రాంగోపాల్ వర్మపై పోలీసులు కేసు నమోదు చేశారు. దహనం వెబ్ సిరీస్ అంశంలో ఆర్జీవీపై అంజనాసిన్హా పోలీసులకు ఫిర్యాదు చేశారు. మావోయిస్టులపై తీసిన వెబ్ సిరీస్‌లో అంజనాసిన్హా పేరు ప్రస్తావించారు. అంజనాసిన్హా చెప్పిన విధంగా కొన్ని సీన్లు తీసినట్లు ఆర్జీవీ చెప్పుకొచ్చారు.దీనిపై రిటైర్డ్ ఐపీఎస్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. తన ప్రమేయం లేకుండా పేరు వాడినందుకు ఆర్జీవీపై




## గిన్నిస్ బుక్ రికార్డులో చేరేలా బతుకమ్మ సంబరాలు:



**హైదరాబాద్, సెప్టెంబర్ 18 (నమస్తే హైదరాబాద్)** బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతని, ప్రకృతిని గౌరవించడం, ప్రకృతిని కాపాడటం మనందరి బాధ్యతని మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించే బతుకమ్మ పండుగలో పెద్దఎత్తున పాల్గొని ప్రపంచానికి చాటి చెప్పాలని తెలిపారు. ఈనెల 21వ తేదీ నుంచి 31వ తేదీ వరకూ బతుకమ్మ పండుగ సంబరాలు జరుగుతాయని వెల్లడించారు మంత్రి జూపల్లి కృష్ణారావు. ఈనెల 21వ తేదీన వరంగల్ వెయ్యి స్తంభాల ఆలయం వద్ద బతుకమ్మ సంబరాలు ప్రారంభిస్తామని చెప్పుకొచ్చారు. గిన్నిస్ బుక్ రికార్డులో చేరే విధంగా సంబరాలు నిర్వహిస్తామని తెలిపారు. ఇవాళ(గురువారం) గాంధీభవన్‌లో మంత్రి జూపల్లి కృష్ణారావు మీడియాతో మాట్లాడారు. బతుకమ్మ పండుగ బాధల నుంచి పుట్టిందని చరిత్రలో ఉందని వివరించారు.

# హైదరాబాద్‌లో దంచికొడుతున్న భారీ వర్షం..



**హైదరాబాద్, సెప్టెంబర్ 18 (నమస్తే హైదరాబాద్)** నగరంలో మరోసారి భారీ వర్షం కురుస్తోంది. ఉన్నట్టుండి ఒక్కసారిగా వర్షం దంచికొట్టడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. విద్యార్థులు, ఉద్యోగులు ఇళ్లకు వెళ్లే సమయం కావడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. జూబ్లీహిల్స్, ఫిల్మ్‌నగర్, యూసుఫ్‌గూడ, అమీర్‌పేట్, మాదాపూర్ తదితర ప్రాంతాల్లో భారీ వర్షం కురుస్తోంది.పంజాగుట్ట, ఖైరతాబాద్, లకిడికాపూల్, నాంపల్లి, సెక్రటేరియట్ పరిసర ప్రాంతాల్లో సైతం భారీ వర్షం పడుతోంది. బషీర్బాగ్, అబిడ్స్, కోఠి, హిమాయత్ నగర్లలో మోస్తారు వర్షం కురుస్తోంది. ఎల్బీనగర్, ఉప్పల్, హయత్ నగర్ పరిసర ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తారు వర్షం పడుతోంది. ఐటీ కారిడార్‌తో పాటు పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది.మరో రెండు గంటల పాటు మోస్తారు నుండి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. అత్యవసరమైతే తప్ప

# గిన్నిస్ బుక్ రికార్డులో చేరేలా బతుకమ్మ సంబరాలు: మంత్రి జూపల్లి

కొత్తగా కవులు, రచయితలను పిలిచి వారితో చర్చించి బతుకమ్మ పాటలు పాడేలా ప్లాన్ చేస్తామని పేర్కొన్నారు. బతుకమ్మ జరిగే ప్రాంతంలో ఘనంగా ఏర్పాట్లు చేస్తామని వెల్లడించారు మంత్రి జూపల్లి కృష్ణారావు. హైదరాబాద్‌లోని శంషాబాద్ విమానాశ్రయంలోనూ మన సంస్కృతి తెలిసేలా ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పుకొచ్చారు. బతుకమ్మ పండుగలో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని కోరారు. బతుకమ్మ పండుగ చేసుకున్న తర్వాత చెరువులో వదలాలని... అందుకు తగిన ఏర్పాట్లు చేస్తున్నామని వివరించారు. బతుకమ్మ పండుగపై అవగాహన కార్యక్రమాలు చేపడుతామని వెల్లడించారు మంత్రి. బతుకమ్మ పండుగ ముఖ్య ఉద్దేశం అందరూ కలిసి ఆత్మీయంగా చేసుకోవాలని.. ఇది వ్యక్తుల కార్యక్రమం కాదని, అందరి పండుగని మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు.

కొందరు బతుకమ్మ పండుగను రాజకీయం చేశారని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. వివిధ రకాల పాటలతో బతుకమ్మను రాజకీయం చేస్తున్నారని చెప్పుకొచ్చారు. తెలంగాణ సంప్రదాయం బతుకమ్మ పండుగని ఉద్ఘాటించారు. మొదటిరోజు చేసుకునే ఎంగిలి పువ్వు బతుకమ్మ దగ్గరి నుంచి చివరి సద్దుల బతుకమ్మ వరకూ ప్రభుత్వ అధికారులతో సమన్వయం చేసుకుని కాంగ్రెస్ శ్రేణులు ముందుకెళ్లాలని సూచించారు.

బతుకమ్మ పండుగపై కొన్ని అపోహలు ఉన్నాయని మహేష్ గౌడ్ అన్నారు. బతుకమ్మ తెలంగాణ పండుగ.. తెలంగాణ సంప్రదాయమని చెప్పుకొచ్చారు. ప్రతి ఒక్కరూ పార్టీలకు అతీతంగా చేసుకోవాలని సూచించారు. హైదరాబాద్‌లో బతుకమ్మ కుంట బతుకమ్మ కోసం మళ్లీ వచ్చిందని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

# రాంగోపాల్ వర్మపై కేసు నమోదు

రిటైర్డ్ ఐపీఎస్ అంజనా సిన్హా ఫిర్యాదు చేశారు. దీనిపై ఆర్జీవీ ఏ విధంగా స్పందిస్తారో చూడాలి మరి. కాగా.. 2022, ఏప్రిల్ 14న దహనం వెబ్ సిరీస్ విడుదలైంది. ఆర్జీవీ నిర్మాతగా తెరకెక్కించిన తొలి వెబ్ సిరీస్ దహనం. ఈ మూవీకి అగస్త్య మంజు దర్శకత్వం వహించారు. కమ్యూనిస్ట్ నేత హత్య, దానికి కొడుకు ఏ విధంగా ప్రతీకారం తీర్చుకున్నాడో ఈ కథ ద్వారా తెలియజేసే ప్రయత్నం చేశారు దర్శకులు.

# హైదరాబాద్‌లో దంచికొడుతున్న భారీ వర్షం..

ప్రజలు బయటకు రావద్దని %+ఎవీజ% అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వర్షపు నీరు ఇళ్లలోకి వచ్చేందుకు అవకాశముండటంతో జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు.

ఇదిలా ఉంటే.. నీట మునిగిన ప్రాంతాలను హైడ్రా కమిషనర్ రంగనాథ్ పరిశీలించారు. అమీర్‌పేట్, మాదాపూర్, బాగ్ లింగంపల్లి ప్రాంతాల్లో పర్యటించిన హైడ్రా కమిషనర్.. పైనుండి వస్తున్న భారీ వరదతో మైత్రివనం వెనుక ఉన్న గాయత్రీ నగర్‌కి వరద ముప్పు ఉన్నట్లు గుర్తించారు. మైత్రివనం వద్ద చేసినట్లుగానే గాయత్రి నగర్‌లో కూడా నాలాలో సిల్ట్ తొలగించాలని స్థానికులు హైడ్రా కమీషనర్ రంగనాథ్ కోరారు. నాళాల్లో పూడిక తీసి శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని స్థానికులకు హైడ్రా కమిషనర్ హామీ ఇచ్చారు.

దుర్గం చెరువులో నీటిమట్టం తగ్గించడంతో కొంతమేర పరిసర కాలనీలకు ముంపు సమస్య తీరనున్నట్లు హైడ్రా కమిషనర్ గుర్తించారు. క్లౌడ్ బరస్ట్ కారణంగా గంట వ్యవధిలోనే 15 సెంటీమీటర్ల పైగా వర్షం పడడంతో ఇబ్బందులు తలెత్తాయని హైడ్రా కమీషనర్ స్పష్టం చేశారు. అలాంటి పరిస్థితులను తట్టుకునే విధంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. బాగ్ లింగంపల్లిలో నీట మునిగిన శ్రీరామ్ నగర్ కాలనీలో పర్యటించిన హైడ్రా కమిషనర్.. కాలనీ నుంచి వరద నీటిని త్వరగా తొలగించాలని సిబ్బందిని ఆదేశించారు. రెండు రోజుల్లో శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపట్టాలని హైడ్రా కమీషనర్ రంగనాథ్ సూచించారు.

# మాధారం గ్రామంలో లిటిల్ ఫ్లవర్ డిగ్రీ కాలేజీ ఎన్. ఎస్. ఎస్. శిబిరం ప్రారంభం




**ఉప్పల్, సెప్టెంబర్ 18 ( నమస్తే హైదరాబాద్):** మేడ్చల్, మల్కాజ్‌గిరి జిల్లా ఘట్‌కేసర్ మండలం మాధారం గ్రామంలో లిటిల్ ఫ్లవర్ డిగ్రీ కాలేజీ ఎన్. ఎస్. ఎస్. ప్రత్యేక శిబిరం ప్రారంభమైంది. ప్రిన్సిపాల్ పి. జయంతి రెడ్డి , ఎన్. ఎస్. ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్ డా. ఎం. ప్రశాంత్ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నవీన్ కుమార్, ఎన్. ఎస్. ఎస్. సభ్యుడు పాల్గొన్నారు. శిబిరంలో స్వచ్ఛ భారత్, చెట్ల నాటకం, మెడికల్ క్యాంపులు, రక్తదానం, వ్యసన నిర్మూలన, సేవ్ గర్ల్ చైల్డ్ అవగాహన వంటి కార్యక్రమాలు చేపట్టనున్నారు.గ్రామ ప్రజలు, విద్యార్థులు, వాలంటీర్లు ఉత్సాహంగా పాల్గొని శిబిరాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# నాగారం మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా కొడవకంటి వెంకన్న



**నాగారం, నమస్తే హైదరాబాద్:(సెప్టెంబర్ 18)**నాగారం మండల ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ ను గురువారం మండల కేంద్రంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా కొడవకంటి వెంకన్న (ఆంధ్రజ్యోతి), గౌరవ అధ్యకుడిగా మామిడి మహేష్(వార్త), ప్రధాన కార్యదర్శిగా గంట యాదగిరి (మన తెలంగాణ), ఉపాధ్యక్షులుగా సుంకరి లింగయ్య (నమస్తే హైదరాబాద్) ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కోడవకంటి వెంకన్న మాట్లాడుతూ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా నా ఎన్నికకు సహకరించిన కమిటి సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటి సభ్యులు నాగమల్లు, యాకన్న తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చొరవతో ఉప్పల్ డివిజన్ కు రూ.11.13 కోట్ల నిధులు మంజూరు

-సీఎంకు ధన్యవాదాలు తెలిపిన కార్పొరేటర్ రజితాపరమేశ్వర్‌రెడ్డి




**ఉప్పల్, సెప్టెంబర్ 18 ( నమస్తే హైదరాబాద్):** ఉప్పల్ డివిజన్ కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతో మరోసారిరూ. 11.13 కోట్ల నిధులు మంజూరైనట్లు ఉప్పల్ డివిజన్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి గురువారం తెలిపారు. మంజూరైన నిధులు కేటాయింపుల విషయమై వివరాలను కార్పొరేటర్ వివరించారు.నల్ల పొచమ్మ దేవాలయం రోడ్డు శాంతి నగర్ లో బాక్స్ కల్వర్ట్ నిర్మాణం కోసం రూ.85 లక్షలు, సత్యనగర్‌లో ఎల్ %డ% టీ కల్వర్ట్ వద్ద బాక్స్ కల్వర్ట్ నిర్మాణం కోసం రూ.85 లక్షలు,
హిందూ స్మశాన వాటిక నుండి భరత్ నగర్, మాల బస్తీ వరకు 1200 మి.మీ. డయా పైప్ లైన్ వేసేందుకు రూ.కోటి 25 లక్షలు, ఓల్డ్ ఉప్పల్‌లో సీవరేజ్ డ్రెయిన్‌ల రీమోడలింగ్ కోసం రూ.90 లక్షలు.

పాత రిజిస్ట్రేషన్ ఆఫీస్ లేన్, వెంకటేశ్వర కాలనీ, రాఘవేంద్ర కాలనీలలో సీవరేజ్ డ్రెయిన్‌ల వేసేందుకు రూ. 40 లక్షలు,పాత రిజిస్ట్రేషన్ ఆఫీస్ లేన్ లోని లక్ష్మారెడ్డి కాలనీలో దెబ్బతిన్న సీసీ రోడ్‌ను వేసేందుకు రూ.64 లక్షలు,సంతోషిమాత ఆలయం నుండి కావేరి నగర్ కల్వర్ట్ వరకు దెబ్బతిన్న సీసీ రోడ్డు వేసేందుకు రూ.కోటి 60 లక్షలు,కృష్ణా కెమికల్స్ నుండి ఇరిగేషన్ నాలా లక్ష్మీనారాయణ కాలనీ, శ్రీరామనగరపురం వరకు సీసీ రోడ్ నిర్మాణం, నీటి నిల్వ సమస్య తొలగింపు కు రూ.60 లక్షలు,
ఉప్పల్ పాత గ్రామంలో దెబ్బతిన్న సీసీ రోడ్ వేసేందుకు రూ.కోటి 15 లక్షలు,వరంగల్ హైవేకు కనెక్ట్ అయ్యే ఇంటర్నల్ రోడ్లలో యాక్సెస్ రోడ్లు వేసేందుకు రూ.79 లక్షలు,వెంకటేశ్వర టెంపుల్ కమాన్ నుండి స్వరూప్ నగర్ వరకు పైప్‌లైన్ ట్రెంచ్ పునరుద్ధరణకు రూ. 42 లక్షలు,.భరత్ నగర్, శ్రీరామ కాలనీ, కావేరి నగర్ లలో సీసీ రోడ్లు వేసి నీటి నిల్వ తొలగింపుకు రూ.కోటి 20 లక్షలు,
సూర్య నగర్ కాలనీ లో దెబ్బతిన్న రోడ్లు వేసేందుకు రూ.48 లక్షలు తదితర కాలనీల అభివృద్ధి పనులకై నిధులు మంజూరైనట్లు కార్పొరేటర్ వివరించారు. నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఉప్పల్ డివిజన్ అభివృద్ధి కోసం ఎప్పుడూ నిధులు అడిగినా మంజూరు చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డికి ఉప్పల్ ప్రజలు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ఆమె తెలిపారు.

# మల్లాపూర్ డివిజన్ సుప్రీమ్ టైలర్స్ నుండి నూతన బాక్స్ డ్రైన్ వరకు 10 లక్షల వ్యయం తో నూతన భూగర్భ డ్రైనేజీ పనులు : నెమలి అనిల్ కుమార్





**ఉప్పల్, సెప్టెంబర్ 18 ( నమస్తే హైదరాబాద్):** బస్తీ బాట కార్యక్రమంలో భాగంగా మల్లాపూర్ డివిజన్ జామా మస్జీద్ వద్ద గత పది సంవత్సరాల నుండి ఎదుర్కొంటున్న సమస్య శాశ్వత పరిష్కారం కానుంది.సుప్రీమ్ టైలర్స్ నుండి జమ మస్జీద్ ముందుగా స్ట్రీట్ నెంబర్ -6 లోని నూతన బాక్స్ డ్రైన్ వరకు 10లక్షల వ్యయం తో నూతన భూగర్భ డ్రైనేజీ పనులు అతిత్వరలో ప్రారంభం కానునట్లు గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ తెలియజేసారు. ఎన్నో సంవత్సరాల నుండి ఎదుర్కుంటున్న సమస్య కాంగ్రెస్ ప్రభుత్వంలో పరిష్కారం అవ్వడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేసి ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తాండ్ర శ్రీకాంత్ రెడ్డి ,తెలంగాణ సీనియర్ సిటిజెన్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు పి ఎస్ ఎన్. చౌదరి, ఎండీ.మన్నన్ ,ఎండీ.పాషా ,ఎండీ.రషీద్ ,యాదగిరి ,శ్రీశైలం ,వెంకటేష్ గౌడ్ ,ఎండీ.నదీమ్ తదితర స్థానికులు పాల్గొన్నారు.

# కాప్రా చెరువు ను పరిశీలించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి , మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్





**ఉప్పల్, సెప్టెంబర్ 18 ( నమస్తే హైదరాబాద్):** కాప్రా చెరువు ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి , మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్ లు స్థానికులతో కలిసి గురువారం పరిశీలించడం జరిగింది.అక్కడ తూము ద్వారా నీరు బయటకి పోతున్నాయని వారు ఎమ్మెల్యే, ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు.ఇరిగేషన్ అధికారుల తో కలిసి ఎమ్మెల్యే స్వంత నిధులతో తూము ముపియ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు బీజేపీ నాయకులు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# నాచారం బాబా నగర్ కాలనీ డ్రైనేజీ సమస్య శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తా

ం మల్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కప్పర సాయికిరణ్ గౌడ్



**ఉప్పల్, సెప్టెంబర్ 18 ( నమస్తే హైదరాబాద్):** మల్లాపూర్ 5వ డివిజన్ పరిధిలోని నాచారం బాబా నగర్ లో అనునిత్యం డ్రైనేజీ సమస్యతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. డ్రైనేజీ శాశ్వత పరిష్కారం చేయాలని, నూతన డ్రైనేజీ పైపులైన్ వేయించాలని మల్లాపూర్ 5వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కప్పర సాయి కిరణ్ గౌడ్ ను కాలనీ వాసులు, కాలనీ నాయకులు దృష్టికి తీసుకువచ్చారు. ఆయన గురువారం బాబా నగర్ లో పర్యటించి పరిస్థితిని పరిశీలించారు. ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి డ్రైనేజీ సమస్యకు శాశ్వత శాశ్వత పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో మల్లాపూర్ మైనార్టీ అధ్యక్షులు ఫసీదున్, మల్లాపూర్ ఎస్సీ సెల్ అధ్యక్షులు మనోహర్, హెచ్ ఆర్. మోహన్ కాలనీ వాసులు పాల్గొన్నారు.

# రామంతాపూర్ లో బిజెపి ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం

౨ ముఖ్యఅతిథిగా పాల్గొన్న కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు





**ఉప్పల్, సెప్టెంబర్ 18 ( నమస్తే హైదరాబాద్):** రామంతపూర్ డివిజన్ బిజెపి ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో గురువారం ఉదయం స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించబడింది.భారతీయ జనతా పార్టీ రాష్ట్ర, జిల్లా పార్టీ పిలుపు మేరకు, భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా సేవా పక్షంలో భాగంగా కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమం మెడ్చల్ అర్బన్ జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి రేవు నరసింహ కురుమ రామంతపూర్ డివిజన్ ఓబీసీ మోర్చా అధ్యక్షులు, ఉప్పల్ అసెంబ్లీ ఓబీసీ మోర్చా కో కన్వీనర్ వేముల తిరుపతయ్య ఆధ్వర్యంలో రామంతపూర్ చిన్న చెరువు పాండురంగ స్వామి దేవాలయ ఆవరణలో జరిగింది.పర్యావరణ పరిరక్షణలో భాగంగా, వాడుక లేని మొక్కలు, చెత్త తొలగించి పరిసరాలను శుభ్రం చేయడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రామంతపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రామంతపూర్ డివిజన్ బిజెపి సీనియర్ నాయకులు ముత్తినేని జగదీష్, బండారు వెంకటరావు, జగన్ యాదవ్, కాపర్తి మోహన్ కృష్ణ, తాళ్ల బాలకృష్ణ గౌడ్, కల్మకల లింగం, పడిగం నగేష్, దయాకర్ రెడ్డి, బొడ్డుపల్లి ముత్యం, రాంబ్రహ్మం, తమ్మల రవి, వీణ, శీలం సుధా, వెంపటి రామ్ రాజ్, మసిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, బాలాజీ రాం స్వరూప్, కొంపెల్లి ఉపేందర్, బొడ్డుపల్లి ఆనంద్, జక్క పర్వతాలు, రావుల బీరప్ప తదితర నాయకులు, రాష్ట్ర , జిల్లా నాయకులు, మహిళలు డివిజన్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ తల్లి ప్రధమ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న రేగళ్ల సతీష్ రెడ్డి



**ఉప్పల్, సెప్టెంబర్ 18 ( నమస్తే హైదరాబాద్)** హైదరాబాద్ తొలి మేయర్ బొంతు రామ్మోహన్ తల్లి బొంతు కమలమ్మ సంవత్సరికం కార్యక్రమం చర్లపల్లి వారి నివాసంలో జరిగింది. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర యువజన విభాగం రాష్ట్ర నాయకులు రేగళ్ల సతీష్ రెడ్డి, సీనియర్ నాయకులు శ్రీకాంత్ రెడ్డి, వీరనారాయణరెడ్డి తదితరులు పాల్గొని కమలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆత్మకు శాంతి చేకూర్చాలని ఆకాంక్షించారు.

# 70 లక్షల రూపాయల వ్యయం తో నిర్మిస్తున్న స్టార్మ్ వాటర్ డ్రైన్ పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్





**-స్టార్మ్ వాటర్ డ్రైన్ పనులలో కాంట్రాక్టర్ నాణ్యత ప్రమాణాలు పాటించకపోతే కఠిన చర్యలు: కార్పొరేటర్ బన్నాల**

**ఉప్పల్, సెప్టెంబర్ 18 ( నమస్తే హైదరాబాద్):** చిల్కానగర్ డివిజన్లోని బ్యాంక్ కాలనీలో కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్, జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలిసి సుమారు 70 లక్షల వ్యయం తో నిర్మిస్తున్న స్ట్రామ్ వాటర్ డ్రైన్ పైప్ లైన్ పనులను పర్యవేక్షించారు.అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ బ్యాంక్ కాలనీ నుండి 70 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న స్టార్మ్ వాటర్ డ్రైన్ పైప్ లైన్ సుమారు 10 నుంచి 12 కాలనీల వర్షపు నీరు పోవడానికి చాలా ఉపయోగకరంగా ఉంటుందని కాంట్రాక్టర్ పనుల నిర్మాణ సమయంలో నాణ్యత ప్రమాణాలు పాటించకుంటే కఠిన చర్యలు తప్పవని, ఇంజనీరింగ్ విభాగం అధికారుల పర్యవేక్షణ కచ్చితంగా ఉండాలని అన్నారు.కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఏ.ఈ. రాధిక, వర్క్ ఇన్స్పెక్టర్ కేదార్ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సీనియర్ నాయకులు కొండల్ రెడ్డి కోకొండ జగన్, ముద్దం శ్రీనివాస్ యాదవ్, బాలకృష్ణ గౌడ్, శ్యామ్ ,బంటీ అసోసియేషన్ అధ్యక్షులు %వీణ% గఫూర్, సెక్రెటరీ సందీప్ భూషణ్ , కాలనీ సభ్యులు వెంకటేశం, రమేష్, మొదలగు వారు పాల్గొన్నారు.

# విశ్వకర్మ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న నెమలి అనిల్ కుమార్



**ఉప్పల్, సెప్టెంబర్ 18 ( నమస్తే హైదరాబాద్):** విశ్వకర్మ జయంతి సందర్భంగా మల్లాపూర్ డివిజన్ లోని వర్మ బైక్స్ యాజమాన్యం ఆధ్వర్యంలో నిర్వహించిన విశ్వకర్మ మహర్షి పూజా, అన్నదాన కార్యక్రమాల్లో గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో నిర్వాహకులు ఇంద్రజీత్ వర్మ, ప్రేమజీత్ వర్మ, వికాస్ వర్మ, పి ఎస్ ఎన్ చౌదరి,టిల్లు ముదిరాజ్,ఆకాశ్ వర్మ, ప్రకాష్ వర్మ, ముకేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ లో విద్యార్థుల బాపూ బాట ర్యాలీ







**ఉప్పల్, సెప్టెంబర్ 18 ( నమస్తే హైదరాబాద్):** ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుండి ఉప్పల్ రింగ్ రోడ్ వరకు గాంధీజీ సూక్తులు, మహితోక్తులు , నినాదాలతో, జాతీయ జెండాలతో.. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులతో "బాపూ బాట" ర్యాలీ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. లిటిల్ ఫ్లవర్ డిగ్రీ కళాశాల, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల రామంతాపూర్, సెయింట్ పయస్ మహిళా డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు. ఎన్ఎస్ఎస్ డిప్యూటీ డైరెక్టర్ రమావత్ సైదా, ఎన్ఎస్ఎస్ సెల్ ఉస్మానియా విశ్వవిద్యాలయం ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఇ.విద్యాసాగర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ప్రిన్సిపాల్ డా.కె.విజయ్ కుమార్, ఎన్ఎస్ఎస్ పిఓ జల్దా విశ్వనాథ్ కుమార్, ఇతర పిఓలు సాయి లక్ష్మి, ప్రశాంత్, ప్రీతి, నవీన్ లు , కళాశాల అధ్యాపకులు డా.సిహెచ్ సత్యనారాయణ, డా.ఎన్ రాజశ్రీ, డా.జి.తిరుపతయ్య, కె.గీత, డా.ఎస్ యమునారాణి, డా. పి.విజయ్ కుమార్, డా.వి.శ్రీనివాసరావు , డా.ఆర్. చంద్రసాగర్ మరియు వాలంటీర్లు ర్యాలీ లో పాల్గొన్నారు. గాంధీజీ సూక్తులు, జాతీయ జెండాలతో కార్యక్రమం విజయవంతంగా కొనసాగింది.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్సెస్ అందజేసిన నల్ల యాదగిరి



**దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్)** దేవరుప్పుల మండలం ధర్మ గడ్డ తండ గ్రామంలోని ఎంపియుపిఎస్ పాఠశాల విద్యార్థులకు సొంత పైసలతో అదే గ్రామానికి చెందిన నల్ల యాదగిరి విద్యార్థులకు హెచ్ఎం జోగు వరప్రసాద్ సమక్షంలో ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్సెస్ విద్యార్థులకు నల్ల యాదగిరి అందజేశారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ, ధర్మగడ్డ తండ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సొంత పైసలతో స్పోర్ట్స్ డ్రెస్సెస్ అందజేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. వారికి ఉపాధ్యాయ బృందం ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు, ఈ కార్యక్రమంలో, గ్రామ కార్యదర్శి అనిల్, కారోబార్ సైదులు, ఉపాధ్యాయులు సత్యనారాయణ , అంగన్వాడి నాగమణి, గ్రామస్తులు,తదితరులు. పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి



**నాగారం, నమస్తే హైదరాబాద్:(సెప్టెంబర్ 18)** రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు జంగిలి ఉపేందర్‌రావు అన్నారు. గురువారం మండల పరిధిలోని ఫణిగిరి గ్రామంలో రోడ్డు ప్రమాదాలను నివారించడానికి ఎడ్లబండ్లకు, ద్విచక్ర వాహనాలకు ఉచితంగా రేడియం స్టిక్కర్లు అంటించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాలకు రేడియం స్టిక్కర్లు అంటించడం ద్వారా ప్రమాదాలు జరగకుండా చూడొచ్చన్నారు. వాహనదారులు తప్పని సరిగా హెల్మెంట్ ధరించాలని, రాత్రిపూట రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు వాహనాలకు రేడియం స్టిక్కర్లు వేసుకోవాలని కోరారు. రోడ్డు ప్రమాదాల వల్ల కుటుంబ పెద్ద మరణిస్తే ఆ కుటుంబం వీధిన పడుతుందన్నారు. వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ వాహనాలను నడపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు సంజీవరెడ్డి, నాగు సరస్వతివెంకన్న, సత్తిరెడ్డి, విశాఖ విద్యాసాగర్‌రెడ్డి, కృపాకర్‌రెడ్డి, పెరమళ్ళ జాన్‌వెస్లీ, తీగుళ్ల కృష్ణమూర్తి, సోమయ్య, గట్టు రవి, కల్లేట్టపల్లి రాములు, సూరయ్య, వెంకన్న, వంగూరి లింగమల్లు, జంపాల జనార్ధన్, వేముల యాదగిరి, ఆకుల శంకరయ్య, అంజయ్య, వల్లాల సత్తయ్య, గోడిశాల అనిల్, పులిగిల్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఏడాది అంతా మద్దతు ధర

కోడుమూరు రూరల్, సెప్టెంబరు 18: ఉల్లికి మద్దతు ధర రూ.1200 ఏడాది అంతా ఉంటుందని ఆర్డీవో సందీప్ కుమార్ అన్నారు. గురువారం వర్కూరులో పంట నమోదు, పంట నష్టం అంచనాపై తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా రైతు దాసప్ప పొలాన్ని సందర్శించారు. పంట పెట్టుబడి, దిగుబడి వివరాలు తెలుసుకున్నారు. కౌలు రైతు వెంకటేశ పొలంలో ఉల్లిపైరును పరిశీ లించారు. కనీసం 120 రోజుల తర్వాత కోత జరిపించాలని సూచిం చారు. బోరుబావుల కింద సాగు చేసిన ఉల్లి 80-90 రోజుల్లోగా కోత జరిపించాలని, లేకపోతే గడ్డ చీలికలు, కుళ్లు ఏర్పడుతుందని రైతులు ఆయనకు వివరించారు. ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధరను రూ. 2 వేలకు పెంచితే నష్టాల నుంచి గట్టెక్కుతామని వివ రించారు. అనంతరం ఆర్డీవో కోడుమూరు వద్ద ఉల్లి ఆరబోసుకున్న రైతులతో మాట్లాడారు. వెంకటగిరిలో త్వరలో చేపట్ట బోయే రీసర్వే సందర్భంగా ప్రభుత్వ భూములు, సరిహద్దులు గుర్తించాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ నాగరాజు, మండల సర్వేయర్ ఈశ్వర్, ఆర్ఐ అశోక్, వీఆర్వోలు ఎల్లప్ప, పరమేష్, శ్రీనివాసులు, బీరప్ప పాల్గొన్నారు.

# పసునూరు మోడల్ స్కూల్ విద్యార్థుల క్షేత్ర సందర్శన



**నాగారం నమస్తే హైదరాబాద్: (సెప్టెంబర్ 18)**వృత్తి విద్యలో భాగంగా  మండల పరిధిలోని పసునూర్ ఆదర్శ పాఠశాల 9, 10వ తరగతి విద్యార్థులు పారిశ్రామిక క్షేత్ర సందర్శనలో భాగంగా నాగారం, తిరుమలగిరి మండల కేంద్రాలలో క్షేత్ర సందర్శన చేశారు. ఈ సందర్భంగా బ్యూటీ అండ్ వెల్నెస్ విద్యార్థులు తిరుమలగిరి మండల కేంద్రంలోని పూజిత బ్యూటీపార్లర్ నీ సందర్శించి మేకప్ ఫేషియల్ హెయిర్ స్టైల్ తదితర అంశాల గురించి బ్యూటీ పార్లర్ నిర్వాహకురాలు పూజితను అడిగి తెలుసుకున్నారు. బ్యూటీ పార్లర్ నిర్వాహకరాలు పూజిత విద్యార్థులకు అవగాహన కల్పించారు. అదేవిధంగా ఐటి అండ్ ఐటిఈఎస్ విద్యార్థులు నాగారం మండల పరిధిలోని ఒక ప్రముఖ ఫోటో స్టూడియోను సందర్శించి ఫోటో తీయడం, యానిమేషన్ కు సంబంధించి నైపుణ్యాన్ని నేర్చుకున్నారు.క్షేత్ర సందర్శనను ఉద్దేశించి పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ బల్గూరి  చంద్రబాబు మాట్లాడుతూ క్షేత్ర పరిశీలనలో పొందిన విజ్ఞానం విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల వృత్తి విద్య ఉపాధ్యాయులు తిరుమల సాయిరాం, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# పసునూరు  మోడల్ స్కూల్లో ఘనంగా హిందీ దివస్



**నాగారం నమస్తే హైదరాబాద్ (సెప్టెంబర్ 18)** నాగారం మండల పరిధిలోని పసునూరు మోడల్ స్కూల్లో బుధవారం ఘనంగా హిందీ దివస్ ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హిందీ ప్రాముఖ్యతను తెలిపే చార్టులు కవులు కవితలను ప్రదర్శించారు. ఈ హిందీదివాస్ ని ఉద్దేశించి పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ బల్గూరి చంద్రబాబు మాట్లాడుతూ హిందీ భాష ప్రాముఖ్యత గురించి వివరిస్తూ ప్రపంచ దేశాల ప్రజలు భారతీయులతో స్నేహ భావం పెంచుకునేందుకు హిందీ  నేర్చుకుంటున్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు హిందీ దివాస్ పురస్కరించుకొని చేసినటువంటి ఉపన్యాసాలు నాటికలు మరియు నృత్యాలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ హిందీ రీసోర్స్ పర్సన్స్ హసీనా నాగరాజు, ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## మద్యం తాగి వాహనం నడిపిన వ్యక్తికి జైలు శిక్ష

### మద్యం తాగి వాహనం నడపరాదు -ఎస్సై సృజన్ కుమార్

**దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్)** మద్యం తాగి వాహనం నడిపి పట్టుపడ్డ వ్యక్తికి జనగామ కోర్టు న్యాయమూర్తి జైలు శిక్షతో పాటు జరిమానా విధించినట్లు ఎస్ఐ సృజన్ కుమార్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం యాదాద్రి జిల్లా గుండాల మండలం బండకొత్తపల్లి గ్రామానికి చెందిన మంగపండ్ల లింగస్వామి మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుపడగా జనగామ కోర్టులో హాజరుపరచగా అతనికి 2500 జరిమానాతో పాటు రెండు రోజుల జైలు శిక్షను విధించినట్లు తెలిపారు.ఎవరైనా మద్యం సేవించి వాహనం నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై తెలిపారు.




# మహిళలు ఆరోగ్యకరమైన జీవన శైలిని అలవర్చుకోవాలి

## మండల వైద్యాధికారి ఎనగందుల నాగరాజు



**నాగారం, నమస్తే హైదరాబాద్:(సెప్టెంబర్ 18)** మహిళలు ఆరోగ్యకరమైన జీవన శైలిని అలవర్చుకోవాలని మండల వైద్యాధికారి యనగందుల నాగరాజు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నేటి నుంచి అక్టోబర్%-%2 వరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిర్వహిస్తున్న స్వాస్ట్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ (ఆరోగ్య మహిళ శక్తివంతమైన కుటుంబ అభియాన్) కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. మహిళలకు వైద్య ఆరోగ్య సేవలు అందించడం, ఆరోగ్యకరమైన జీవనశైలి నిర్వహణ ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. స్వాస్ట్‌నారీ సశక్త్ కార్యక్రమంలో దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యతో బాధపడుతున్న వారిని, ఈఎన్‌టీ, నేత్ర,రక్తపోటు,మధుమేహం, దంత, నోటి, రొమ్ము, గర్భాశయ క్యాన్సర్ పరీక్షలు, గర్భిణీ స్త్రీలకు, రక్త హీనత, టీబీ తదితర వ్యాదులపై ప్రత్యేక నిపుణులతో వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం స్పెషలిస్ట్ డాక్టర్, మానసిక వైద్య నిపుణురాలు డాక్టర్ నూర్జీబా మానసిక రోగులను పరీక్షించారు. ఈ కార్యక్రమంలో సామాజిక అరోగ్య అధికారి మాలోతు బిచ్చునాయక్, హెల్త్ ఎడ్యుకేటర్ విమలమ్మ, పీహెచ్‌ఎన్‌వో అరుణ కుమారి, సూపర్ వైజర్ రామచంద్ర, వినోద, సిబ్బంది సుజాత, యాదగిరి, ప్రవీణ్‌రెడ్డి, నాగరాజు, ఆరోగ్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 9వ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్ష




**ఘట్కేసర్ సెప్టెంబర్ 18 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని  ఎమ్మార్వో ఆఫీస్ కార్యాలయం ఎదుట రైతు రుణమాఫీ సాధన సమితి ఆధ్వర్యంలో 9వ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్ష.

ఈ రిలే నిరాహార దీక్షకు సంఘీభావంగా ముఖ్య అతిథులుగా బద్దం మహిపాల్ రెడ్డి, (బిజెపి స్టేట్  సెక్రటరీ) ఏనుగు సుదర్శన్ రెడ్డి, రేసు లక్ష్మారెడ్డి, పన్నాల కొండల్ రెడ్డి, భోడిగే శ్రీనివాస్ గౌడ్, పడిగం వీరేశం, కొమ్మిడి మహిపాల్ రెడ్డి విచ్చేశారు.

ఈ రిలే నిరాహార దీక్షలో  చెరుకుపల్లి చంద్రకళ, కొన్నే మాధవి, యశోజు సుభాషిణి, అచ్చుటపల్లి  ఆశ, పాల్గొన్నారు.

ఈ సభకు సంఘీభావంగా కొమ్మిడి స్రవంతి, స్రవంతి కృష్ణ రెడ్డి, సంజీవ రెడ్డి, బచ్చు నగేష్, బొక్క రవీందర్ రెడ్డి, బొక్క సురేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు అందజేత



**నమస్తే హైదరాబాద్(కూకట్ పల్లి):**కూకట్ పల్లి  నియోజకవర్గం  లోని బాలనగర్ డివిజన్ కి చెందిన 1) షేక్ తోఫిక్ కి %ఎ/శీ%  బేబీ ఆఫ్ జాస్మిన్ 60,000/- రూపాయల  చెక్కు, 2) కెపిహెచ్బి డివిజన్ కి చెందిన జంకడం నవీన్ కుమార్ మీడియా మిత్రుడు డిఎన్ఏ టీవీ  %ఎ/శీ% జె నర్సింగరావు 60,000/-  రూపాయల చెక్కు, 3) ఓల్డ్ బోయిన్పల్లి కి కి చెందిన కొలిపాక శ్రీనివాస కిషోర్ %బా/శీ% కె వెంకటేశ్వర్లు కి 27,500/- రూపాయల చెక్కులు మంజూరైనవి.కూకట్ పల్లి  టిపిసిసి ఉపాధ్యక్షులు, జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ మరియు కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ  ఇంచార్జి బండి రమేష్ ద్వారా ముఖ్యమంత్రి సహాయనిదికి ధరకాస్తూ చేసుకోగ 1,47,500/-  రూపాయలు  మంజురు అయినవి. అట్టి చెక్కులను బండి రమేష్ చేతులమీదుగా గురువారం రోజున  కూకట్ పల్లి నియోజకవర్గం శ్రీ హేమ దుర్గ భవన్ లో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో  లక్ష్మయ్య, నవాబ్ ,బాకీ ,నర్సింగ్ రావు ,మధు, నయీమ్, పర్వేజ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, బండి రమేష్ కి కృతజ్ఞతలు తెలియజేశారు.

# ముంపు ప్రాంతాలలో పర్యటించిన ఎమ్మెల్యే గాంధీ



**నమస్తే హైదరాబాద్,(శేరిలింగంపల్లి)** : ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ప్రతి ఒక్కరూ వీలైనంత వరకు ఇంట్లోనే ఉండాలని,అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్లకూడదని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే గాంధీ  ప్రజలకు సూచించారు. బుధవారం కురిసిన భారీ వర్షం కారణంగా లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ  గురువారం శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని హుడా ట్రేడ్ సెంటర్, మసీదు బండ ప్రభు పాద లే ఔట్, సుదర్శన్ నగర్ కాలనీలలో,గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గుల్ మోహర్ పార్క్ కాలనీలో,చందానగర్ డివిజన్ పరిధిలోని దీప్తి శ్రీ నగర్,  పి జె ఆర్ రోడ్డు, శాంతి నగర్ కాలనీలో,హఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని జనప్రియ నగర్ ఫేస్  1 కాలనీలో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, పలు శాఖల సంబంధిత అధికారులతో కలిసి ఎమ్మెల్యే గాంధీ  పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నట్లు వాతావరణ శాఖ వారు తెలియజేశారని అన్నారు. ఈ నేపథ్యంలో ప్రజలందరూ జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. వర్షం వల్ల తడిసిన విద్యుత్ స్తంభాలు, విద్యుత్ తీగలు, ఇనుప స్తంభాలను తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఇంట్లో ఉండే విద్యుత్ పరికరాల పట్ల కూడా అప్రమత్తంగా ఉండాలన్నారు. ముఖ్యంగా చిన్నపిల్లలు, వయోవృద్ధులు బయటకు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి  అధికారులు డీఈలు  శ్రీదేవి, ఆనంద్, ఏఈలు భాస్కర్, రషీద్,  ప్రతాప్  నాయకులు గౌతమ్ గౌడ్, దాత్రినాథ్ గౌడ్, వెంకటేష్ గౌడ్, శ్రీనివాస్,సాదిక్  కాలనీ వాసులు  తదితరులు పాల్గొన్నారు.

# వరద ముంపు ప్రాంతాలలో పర్యటించిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** భారీ వర్షాలను దృష్టిలో ఉంచుకొని అధికారులను అప్రమత్తం చేయడంలో  ముంపు ప్రాంతాల్లో  ఎటువంటి ప్రమాదపు సంఘటనలు జరగలేదని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. బుధవారం రాత్రి  కురిసిన   భారీ వర్షానికి జలమయమైన ముంపు ప్రాంతాల్లో గురువారం అధికారులతో కలిసి పరిశీలించి యుద్ధప్రాతిపదికన చేపట్టవలసిన పనులపై సమీక్షించారు.హైడ్రా, జిహెచ్ఎంసీ, జలమండలి, ఎన్డిఆర్ఎఫ్ సిబ్బందితో ప్రధాన రహదారులపై నిలిచిన వరద నీటిని నాలా లోకి వెళ్లేలా చర్యలు చేపట్టారు.హుడా ట్రేడ్ సెంటర్ లో పలు అపార్ట్మెంట్ సెల్లార్ లన్ని వరద నీటితో మునిగిపోవడంతో తక్షణమే సంబంధిత అధికారులను పిలిపించి నీటిని తొలగించే చర్యలు చేపట్టారు.ఈ సందర్భంగా కార్పొరేటర్  మాట్లాడుతూ.. ఐదు దశాబ్దాలుగా రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద నిత్యం వరదనీరు నిలిచిపోతుండగా ఎమ్మెల్యే అరికపూడి గాంధీ  సహకారంతో సమస్యను పరిష్కరించి నిన్న కురిసిన అతి భారీ వర్షానికి ఎప్పటికప్పుడు పర్యవేక్షించి నీటి ప్రవాహం లేకుండా వాహనాదారులకు, పాదచెరులకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకున్నామన్నారు. వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని ముంపు ప్రాంతాలకు వరద నీరు ప్రవాహం వల్ల ఎటువంటి హాని జరగకుండా తగు ప్రణాళికలు చేపట్టినట్టు తెలిపారు.




# ఈ నెల 22న  కొల్లాపూర్ లో పెన్షన్ దార్ల సమావేశానికి ముఖ్య అతిథిగా మంద కృష్ణ మాదిగ  రాక



**నమస్తే హైదరాబాద్ :** ఈ నెల 22 న జరుగు వికలాంగుల చేయూత పెన్షన్ దారుల సన్నాహక సభకు ముఖ్య అతిథిగా  పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ రావడం జరుగుతుందని వారన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని అంబేద్కర్ జగ్జీవన్ రావు విగ్రహాల ముందర మొలకపల్లి నాగరాజు దయ్యపు రవివర్మ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి  2023 ఎలక్షన్ ప్రచారంలో వికలాంగులకు మరియు చేయూత పెన్షన్ దారులకు ఇచ్చిన హామీ ప్రకారం పెన్షన్ పెంచాలి లేకుంటే ముఖ్యమంత్రి పదవి నుండి తప్పుకోవాలని అన్నారు.కొల్లాపూర్ నియోజకవర్గంలో ఉన్న వికలాంగులు మరియు చేయూత పెన్షన్ దారులు మంద కృష్ణ మాదిగ  నాయకత్వంలో పెన్షన్ పెంచడం కోసం జరుగుతున్న పోరాటంలో పెద్ద ఎత్తున పెన్షన్ దారులు అందరూ  పాల్గొనాలని మరియు ఈనెల 22 న జరుగు కొల్లాపూర్ నియోజకవర్గం సన్నాహక సభకు విచ్చేస్తున్న పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ గారి రాకను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో  మొలకపల్లి నాగరాజు దయ్యపు రవివర్మ బండారి విష్ణు గద్దల లక్ష్మణ్ గడ్డమిడి రాముడు దయ్యపు రాముడు మీసాల పాల్ ప్రవీణ్,,తదితరులు పాల్గొన్నారు.

# దసరాలోపు ప్రజలకు మంచినీళ్ళు అందించి దప్పిక తీర్చండి...

– గుంతలు పడ్డ రోడ్లను మరమ్మతులు చేయండి..
– స్థానిక సమస్యలపై పీర్జాదిగూడ కమిషనర్ కి వినతిపత్రం అందజేస్తున్న మాజీ మంత్రి మల్లా రెడ్డి, మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి.





**మేడిపల్లి (నమస్తే హైదరాబాద్):** పీర్జాదిగూడ నగర ప్రజలకు దసరాలోపు మంచినీళ్ళు అందించి ప్రజల సమస్యలు పరిష్కరించాలని పీర్జాదిగూడ కమిషనర్ త్రిళేశ్వర్ రావుకు మాజీ మంత్రి,మేడ్చల్ శాసనసభ్యులు చామకూర మల్లా రెడ్డి, మాజీమేయర్ జక్క వెంకట్ రెడ్డి కోరారు. ఈ సందర్భంగా పీర్జాదిగూడ నగరంలోని పలు కాలనీలలో ప్రజలు ఏదురుకుంటున్న సమస్యలపై మాజీ కార్పొరేటర్లు, ప్రజలు, స్థానిక నాయకులతో కలిసి కమిషనర్ త్రిలేశ్వర్ రావుకి కలిసి వినతిపత్రం అందజేసారు.
ఆయన మాట్లాడుతూ దసరా పండుగ లోగ ప్రజలకు మంచినీళ్ల అందించాలని అవసరమైన చోట నూతన పైప్ లైన్ ఏర్పాటు చేయాలని,సిసి రోడ్డు, డ్రైనేజి వంటి మౌలిక సమస్యలను పరిష్కరించేందుకు అవసరమైన పనులు ప్రారంభించాలని కోరినట్లు తెలిపారు.కమీషనర్ సానుకూలంగా స్పందంచారని అన్ని పనులకు టెండర్ వేశారని, మన సమస్యలు అన్ని ముందే అంచనా వేశారని దసరా లోపు అన్ని పనులు పూర్తిచేస్తారని తనదైన శైలిలో అన్నారు.
ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు దొంతురి హరిశంకర్ రెడ్డి, కొల్తూరి మహేష్, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి, జావీద్ ఖాన్,జిలాని పాషా, కోనేటి వెంకట్, యాసారంశ్రీనివాస్, అమర్ పటేల్, బత్తుల కిరణ్ వివిధ కాలనీల నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎంపీ డా.రంజిత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్లు,నాయకులు



**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** చేవెళ్ల మాజీ ఎంపీ డా. గడ్డం రంజిత్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ అరెకపూడి గాంధీ గురువారం రాగం నాగేందర్ యాదవ్ , నార్నె శ్రీనివాసరావు, ఉప్పలపాటి శ్రీకాంత్ , సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి లతో రంజిత్ రెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి డా.రంజిత్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# స్మార్ట్ రేషన్ కార్డులు లబ్ధిదారులకు అందజేత సమస్యల పరిష్కారానికి చర్యలు.. తహసిల్దార్ వి.లావణ్య



**నమస్తే హైదరాబాద్ :** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న స్మార్ట్ రేషన్ కార్డులను ప్రజలకు పంపిణీ చేసామని తహసిల్దార్ వి. లావణ్య అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్బన్, రూరల్ ప్రాంతాలలో రేషన్ కార్డులకు 27,600 గాను 22,300 కార్డులను లబ్ధిదారులకు అందజేశామని పేర్కొన్నారు.మిగిలిన లబ్ధిదారులకు 5,300 కార్డులను అందజేస్తామని చెప్పారు. అర్బన్, రూరల్ ప్రాంతాలలో ప్రజలు తమ సమస్యలను నేరుగా తన దృష్టికి తీసుకురావాలని చెప్పారు. ప్రజలకు సిబ్బంది జవాబుదారీ తనంగా ఉండాలని ఆమె స్పష్టం చేశారు. విధులలో సిబ్బంది నిరక్షంగా ఉండకూడదని, సమస్యలను కాలయాపన లేకుండా తర్వీతగతిన పరిష్కరించాలని తెలియజేశారు.

# మున్సిపాలిటీ కమిషనర్ కు సత్కారం

## కృతజ్ఞతలు తెలియజేసిన విశ్వబ్రాహ్మణులు






**నమస్తే హైదరాబాద్ :** స్థానిక సత్తెనపల్లి పట్టణంలో సెప్టెంబర్ 17న శ్రీశ్రీశ్రీ విరాట్ విశ్వకర్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంకు ఎంతగానో సహకరించిన మున్సిపల్ కమిషనర్ కె ఆనంద్ కుమార్, డీఈవో ను సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సత్తెనపల్లి పట్టణ విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం అధ్యక్షులు కోటగిరి పోతులూరయ్యాచారి, అత్తలూరి కోటేశ్వరరావు, తిప్పర్తి శంకర్ రావు, కోటగిరి గోపి ప్రసన్నకుమార్ పాల్గొన్నారు...

# మహిళలను ఆరోగ్యవంతులుగా చేయాలి



**నమస్తే హైదరాబాద్ :** మండలంలోని ఐసిడిఎస్ కార్యాలయం నందు గురువారం మూడు మండలాల ప్రాజెక్టు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సిడిపిఓ ఎలిజిబెత్ ఎస్తేరు రాణి పాల్గొని మాట్లాడారు. అంగన్వాడి కార్యకర్తలు పౌష్టికాహార మహెూత్సవ కార్యక్రమాలను ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని అన్నారు. గర్భిణీలు, బాలింతలు చిన్నారులకు పౌష్టికాహారం గురించి తెలియజేయాలని ఆమె సూచించారు. మహిళలను ఆరోగ్యవంతంగా చేయటమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని ఎలిజిబెత్ ఎస్తేరు రాణి తెలియజేశారు. ముఖ్యంగా చిన్నారుల్లో పౌష్టికాహార లోపాన్ని గుర్తించి తల్లిదండ్రులకు సూచనలు చేయాలని ఆమె పేర్కొన్నారు. రికార్డుల పరంగా ఎప్పటికప్పుడు పెండింగ్ లేకుండా పూర్తి చేయాలని సూచించారు. రికార్డుల్లో ఎలాంటి లోపాలు ఉండకూడదని స్పష్టం చేశారు. అంగన్వాడి కేంద్రాలను ప్రతిరోజు పర్యవేక్షణ చేయడం జరుగుతుందని చెప్పారు. అందరం అంతఃకరణ శుద్ధితో పనిచేసి కలెక్టర్, పిడి దగ్గర మంచి పేరు తెచ్చుకోవాలని సిడిపిఓ ఎలిజిబెత్ ఎస్తేర్ రాణి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు పద్మజ, జయప్రద, ఇందిరా,రమ, అరుణ, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా పెదకూరపాడు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు నంబూరు పుట్టినరోజు వేడుకలు



**నమస్తే హైదరాబాద్ :** పల్నాడు జిల్లా పెదకూరపాడు నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మాజీ శాసనసభ్యులు నంబూరు శంకర్రావు జన్మదిన వేడుకలు గురువారం గుంటూరులోని పెదకూరపాడు నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో నిర్వహించారు నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తరలి వెళ్లారు పెదకూరపాడు మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్, మరియు ఎంపీపీ మీరయ్య నంబూరు శంకర్రావును ఘనంగా గజమాలతో సత్కరించారు ఈ సందర్భంగా మీరయ్య మాట్లాడుతూ గౌరవ మాజీ శాసనసభ్యులు కలకాలం నిండా నూరేళ్లు కుటుంబ సభ్యులతో ఆయురారోగ్యాలతో ఉండాలని అన్నారు ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ రాష్ట్ర యువ నాయకులు పెదకూరపాడు గ్రామానికి చెందిన సినిమా హాల్ బాజీ మరియు పెదకూరపాడు గ్రామం మాలపల్లి నుండి నాయకులు సీనియర్ నాయకులు పచ్చల ఆనందరావు గుడిపూడి అశోక్, సాతులూరు రాజు, నల్లపాటి యోహాను, మైనేని నరేంద్ర ముస్లిం మైనారిటీ యువ నాయకులు రేషన్ సుభాని, తదితరులు పాల్గొన్నారు

# యుటిఎఫ్ మోటార్ సైకిల్ ర్యాలీ

**నమస్తే హైదరాబాద్ :** ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ యు.టి.ఎఫ్ నిర్వహిస్తున్న రణభేరి ప్రచార జాత కందుకూరు పట్టణానికి గురువారం వచ్చింది.. విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకురావడం ఈ జాత ప్రధాన ఉద్దేశం. ఈ సందర్భంగా దాదాపు 100 మోటార్ సైకిళ్ల తోటి పట్టణంలోని పామూరు రోడ్డు కూడలి నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం బహిరంగ సభ జరిగింది. ఈ సందర్భంగా యు.టి.ఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు కిలారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఉపాధ్యాయులకు బోధనేతర పనుల నుండి పూర్తిగా విముక్తి కలిగించి తరగతి గదిలో బోధనకు మాత్రమే ఉపాధ్యాయులను పరిమితం చేస్తామని హామీ ఇచ్చింది. కానీ అనేక భోధనేతర కార్యక్రమాలు ఉపాధ్యాయులకు ముడి పెట్టడం, మానసిక ప్రశాంత లేకుండా చేస్తుందని పేర్కొన్నారు. ఆర్థిక బకాయిల విషయంలో ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు పూర్తయిన ఎలాంటి పురోగతి లేదని పేర్కొన్నారు. వెంటనే బోధనేతర పనులను తొలగించి, 12 వ పి.ఆర్. సి కమిటీని నియమించాలని, డీ.ఏ లు విడుదల చేయాలని, ఐ.ఆర్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర కార్యదర్శి ఎన్. నవకోటేశ్వరరావు మాట్లాడుతూ ఈ ప్రభుత్వ వైఖరి కారణంగానే నేడు రాష్ట్రంలో వేలాది మంది ఉపాధ్యాయులు వివిధ ప్రాంతాల్లో సమస్యల సాధనకు రోడ్డెక్కారని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వ వైఖరి మార్చుకొని విద్యారంగ సమస్యలు, ఆర్థిక సమస్యలు పరిష్కారానికి చొరవ చూపాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఈనెల 25న గుంటూరులో భారీ బహిరంగ సభను నిర్వహిస్తామని ఆ తర్వాత రాష్ట్రంలోని అన్ని సంఘాలను కలుపుకొని మరొక బి.ఆర్.టి.ఎన్ ఉద్యమానికి సమాయత్తమవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జీ.వీ.చలపతి శర్మ,జిల్లా కార్యదర్శిలు పొన్నగంటి వెంకటేశ్వర్లు,బాలరాగయ్య,కళాబృందాలు,వివిధ మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, సీనియర్ నాయకులు,పెన్షనర్లు పాల్గొన్నారు.అనంతరం ఈ జాతాను ప్రకాశం జిల్లా నాయకత్వనికి అప్పగించ్చారు.



# శాంతిభద్రతలకు భంగం కలిగించవద్దు అమరావతి సిఐ అచ్చయ్య



**నమస్తే హైదరాబాద్ :** ఏ వ్యక్తి అయినా, వ్యక్తులైన ప్రజాశాంతికి భంగం కలిగించే విధంగా గ్రామాలలో అల్లరలకు పాల్పడిన మరి దొంగతనాలు చేసిన యెడల వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అమరావతి సీఐ వై. అచ్చయ్య గురువారం అన్నారు అమరావతి మండలం మునుగోడు గ్రామానికి చెందిన కొలికొండ వెంకట్రావు అమరావతి చుట్టుపక్కల ప్రాంతాల్లో 14 కేసుల్లో నిందితుడిగా ఉన్నందున రౌడీ షీట్ పీడియాక్ట్ నమోదయి ఉన్నదని గురువారం గౌరవ ఎస్పి కృష్ణారావు, అలానే గౌరవ కలెక్టర్ కృత్తి శుక్ల ఉత్తర్వులు మేరకు గ్రామాలలో ఇలాంటి వారి వల్ల ప్రమాదం పొంచి ఉండే నేపథ్యం ఉన్నందువలన వెంటనే అదుపులోకి తీసుకుని సెంట్రల్ జైలుకు తరలించినట్లు సిఐ. అచ్చయ్య తెలిపారు

# ప్రధాని నరేంద్ర మోదీ 75 వ జన్మదిన వేడుకలు








**నమస్తే హైదరాబాద్ :** ముదినేపల్లిలో కోటప్రోలు కృష్ణ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోదీ 75 వ జన్మదిన వేడుకలు ముదినేపల్లి మండల బిజెపి పార్టీ కార్యాలయం ఆటోనగర్ లో కోటప్రోలు కృష్ణ ఆధ్వర్యంలో కైకలూరు శాసన సభ్యులు కామినేని శ్రీనివాస్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపి,150 మంది పేదలు మరియు వితంతు మహిళలకు చీరలు పంపిణీ చేశారు. అనంతరం నరేంద్ర మోడీ పిలుపుమేరకు అమ్మ పేరు మీద ఒక మొక్కని నాటారు. డీఎస్సీ లో ఉపాధ్యాయురాలుగా ఉద్యోగం సంపాదించిన ఐలూరి తేజస్విని గౌరవనీయులు శాసనసభ్యులు సన్మానం చేశారు

ఈ కార్యక్రమంలో టిడిపి అసెంబ్లీ కన్వీనర్ వీరమల్లు నరసింహారావు ,జనసేన మండల అధ్యక్షుడు వీరికి వెంకటేశ్వరరావు ,వేల్పూరి నానాజీ ,బిజెపి మండల అధ్యక్షురాలు సత్యవోలు నాగలక్ష్మి వత్తమిల్లి ప్రసాద్, మేలిమి చిట్టిబాబు, పసుపులేటి నరసింహారావు, చిత్తూరు శివప్రసాద్, జనసేన నాయకులు అబ్బిశెట్టి నాగబాబుజ భాసినశెట్టి కిషోర్, పైడిపాటి శివశంకర్ ,కోడూరు శేషుబాబు, దావు నాగరాజు, కొత్తూరు విటల్, పరసా విశ్వేశ్వరరావు, ముువ్వ ఫణీంద్ర,మీసాల సత్యనారాయణ, కొల్లిపర నాగరాజు ,భుజంగ వెంకట నరసింహారావు,గుడిసె సురేష్,గుడివాడ వేణు,శివప్రసాద్, మోటిపల్లి హనుమ మరియు ఎన్డీఏ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రోగులకు నేల దిక్కు! బల్లల వసతి ఎక్కడ..




**నమస్తే హైదరాబాద్ :** స్థానిక ప్రాంతీయ వైద్యశాలలో గైనిక్ వార్డు వద్ద అరకొరగా బల్లలు ఉండడం వలన రోగులు నేలపైనే కూర్చుంటున్నారు. గంటల కో ల్లది నేల పైన కూర్చోవాలంటే రోగులు బాధలు అన్నీ ఇన్ని కావు. ఏక్సరే, గైనిక్, తదితర వార్డుల వద్ద ఇదే పరిస్థితి నెలకొన్న ఉందని పలువురు నుంచి విమర్శలు వినిపిస్తున్నాయి. సమస్యలను పలుమార్లు అధికారులు దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఫలితం లేదని పలువురు పేర్కొన్నారు. ఇప్పటికైనా. వైద్యశాఖ ఉన్నతశాఖ అధికారులు స్పందించి రో గులకు బల్లలను ఏర్పాటు చేసే విధంగా చర్యలను చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

## పేదలకు సేవ చేయటమే కూటమి లక్ష్యం!



**నమస్తే హైదరాబాద్ :** కొరిశపాడు గ్రామంలో సేవా పక్షోత్సవ కార్యక్రమంలో భాగంగా గురువారం ప్రభుత్వ వైద్యశాల నందు రోగులకు పండ్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సత్యనారాయణ, బిజెపి మండల అధ్యక్షులు గుడిమెట్ల అశోక్ కుమార్ లు పాల్గొని రోగులకు పండ్లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆదేశాలతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు చెప్పారు. నిరుపేదలకు సహాయం అందించడమే ప్రభుత్వం లక్ష్యమని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద కాశి, చిన్న కాశి, అంజిబాబు, భాస్కర్ రెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గారి తండ్రి సంవత్సరికం లో సీఎం రేవంత్ రెడ్డితో కలిసి పాల్గొని చిత్రపటానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే నాగరాజు....



**నమస్తే హైదరాబాద్ :**హైదరాబాద్ జేఆర్ సి గ్రాండ్ బ్యాంకెట్ హాల్ నందు రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మరియు సివిల్ సప్లై శాఖల మంత్రివర్యులు నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి తండ్రి గారైన నల్లమాద పురుషోత్తం రెడ్డి సంవత్సరికంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి మరియు మంత్రులు, ఎమ్మెల్యేలతో



కలిసి పాల్గొని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు....ఈ కార్యక్రమంలో పలు కార్పొరేషన్ల చైర్మన్లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు...

# వర్ధన్నపేట జోనల్ స్థాయి క్రీడా పోటీలను ప్రారంభించిన...

# ఏఎంసీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య

### తల్లిదండ్రులు పిల్లలను చదువుతోపాటు క్రీడల్లో ప్రోత్సహించాలి...ఏఎంసి చైర్మన్ నరుకుడు వెంకటయ్య





**నమస్తే హైదరాబాద్ :**వర్ధన్నపేట మండలం, ఉప్పరపల్లి జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాల ప్రాంగణంలో వర్ధన్నపేట, రాయపర్తి మరియు పర్వతగిరి మండలాలకు సంబంధించిన వర్ధన్నపేట జోనల్ క్రీడా పోటీలు గురువారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి.ఈ క్రీడా పోటిలను వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.

వర్ధన్నపేట జోనల్ స్థాయి క్రీడా పోటీలలో భాగంగా ఖో-ఖో, వాలీబాల్ మరియు కబడ్డీ క్రీడలకు సంబంధించి అండర్ 17,14 క్రీడాకారులకు క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుంది.

క్రీడల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ నరుకుడు వెంకటయ్య క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ...క్రీడల ప్రాముఖ్యతను, ఆరోగ్యకరమైన జీవనశైలిని అనుసరించాల్సిన అవసరాన్ని క్రీడాకారులకు తెలియజేశారు. అలాగే, క్రీడల ద్వారా శారీరక దారుఢ్యత పెరగడంతో పాటు మానసిక వికాసం, వ్యక్తిత్వ వికాసం కలుగుతాయని అన్నారు. క్రీడలలో గెలుపోటములు సహజమేనని, క్రీడాస్ఫూర్తితో పాల్గొనాలని క్రీడాకారులకు సూచించారు.

శరీర దారుఢ్యం, మానసిక వికాసం కోసం క్రీడలు అవసరమని తెలిపారు.

బాల్యం నుంచే క్రీడలపై ఆసక్తి చూపడం, నైపుణ్యాలను పెంపొందించుకోవడం గురించి వివరించారు.

విద్యార్థినీ విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే చదువుతోపాటు క్రీడల్లో సైతం రాణించాలని సూచించారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడలకు పెద్దపీట వేస్తూ క్రీడలలో రాణించిన క్రీడాకారులను అనేక విధాలుగా ప్రోత్సహిస్తుందని తెలిపారు.

అంటే మన పర్వతగిరి మండలం కల్లెడ గ్రామానికి చెందిన దీప్తి జీవాంజి అనే ఒక మానసిక దివ్యాంగురాలు గత సంవత్సరం ప్యారిస్ లో జరిగిన పారా ఒలంపిక్స్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాణించినందుకు గాను మన స్థానిక శాసనసభ్యులు కేఆర్ నాగరాజు దీప్తి జీవాంజిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వద్దకు తీసుకువెళ్లగా దీప్తి జీవాంజికి ప్రోత్సాహకంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున వరంగల్లో 300 గజాల ఇల్లు జాగా మరియు గ్రూప్ టు ఉద్యోగం క్యాష్ ప్రైజ్ మనీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఇప్పించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమములో నాతో పాటు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ యాదవ్,కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు పోషాల వెంకన్నగౌడ్,కాంగ్రెస్ పార్టీ ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాంపెల్లి యాదగిరి,ఉప్పరపెల్లి గ్రామ పార్టీ అధ్యక్షుడు దాడి రాజు లు పాల్గొన్నారు.

# నలమాదా పురుషోత్తం రెడ్డి వార్షిక వేడుకలోఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రెడ్డి.



**నమస్తే హైదరాబాద్ ::** తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నలమాధ ఉత్తంకుమార్ రెడ్డి తండ్రి, దివంగత నలమాదా పురుషోత్తం రెడ్డి గ సంవత్సరిక వేడుక ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రెడ్డి పాల్గొని, పురుషోత్తం రెడ్డి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.పురుషోత్తం రెడ్డి ప్రజా సేవలో చూపిన నిబద్ధత, కష్టనష్టాలను లెక్క చేయని త్యాగస్వభావం నేటి తరాలకు స్ఫూర్తిదాయకం అని అన్నారు. ఆయన ఆశయాలను సాకారం చేయడం ద్వారా సమాజానికి నిజమైన గౌరవం చెల్లించినట్లవుతుందని పేర్కొన్నారు.టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ.పురుషోత్తం రెడ్డి ప్రజల హృదయాలలో శాశ్వతంగా నిలిచే నాయకుడు. ఆయన చూపిన విలువలు, ఆచరణ మార్గాలు మనకు దిశానిర్దేశం చేస్తాయి అని అన్నారు..

ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, అభిమానులు పాల్గొని, పురుషోత్తం రెడ్డి జ్ఞాపకాలను స్మరించుకున్నారు.

# ఆరోగ్యకార్డులపై అవగాహన

**నమస్తే హైదరాబాద్ :** మండలంలోని,చుండి ఆంధ్రప్రదేశ్ మోడల్ స్కూల్ లో మట్టి ఆరోగ్య కార్డులపై అవగాహన కార్యక్రమం గురువారం నిర్వహించారు.

ఈ సందర్భంగా కె వి శేషారెడ్డి మాట్లాడుతూ, నేల ఆరోగ్యం ఎంత ముఖ్యమో వివరించారు. నేల పరీక్షలు చేయించడం వల్ల ఏ పంటకు ఏ రకమైన పోషకాలు అవసరమో తెలుస్తుందని, తద్వారా అనవసరమైన ఎరువుల వినియోగం ను తగ్గించి, పంట దిగుబడిని పెంచవచ్చుని తెలిపారు. ల్యాబ్ ఏవోగీతా ప్రకాష్ మాట్లాడుతూ, ప్రతి రైతు మట్టి ఆరోగ్య కార్డును పొందాలని, దానిలోని సూచనల ప్రకారం వ్యవసాయ పద్ధతులను పాటించాలని సూచించారు. భూమిలో ఉన్న పోషకాల స్థితిని బట్టి ఎరువులు, సూక్ష్మపోషకాలను వినియోగము ద్వారా పర్యావరణ సమతుల్యతను కాపాడవచ్చని వివరించారు. వివేక్ కుమార్ మాట్లాడుతూ, ఆధునిక సాంకేతికతను ఉపయోగించి నేల పరీక్షలు ఎలా చేస్తారో, నేల ఆరోగ్యాన్ని కాపాడటానికి ఎలాంటి ఇంజనీరింగ్ పద్ధతులు అనుసరించాలో వివరించారు. ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా రైతులు, విద్యార్థులు నేల ఆరోగ్యం గురించి మరింత తెలుసుకున్నారని అన్నారు.

ఈ కార్యక్రమంలో లింగసముద్రం మండల వ్యవసాయ అధికారి, సి.హెచ్.వి.ఎల్. దుర్గ, కందుకూరు ఎస్ టి ఎల్ వ్యవసాయ అధికారి వి. గీతా ప్రకాష్, కందుకూరు కృషి విజ్ఞాన కేంద్రం నుండి వ్యవసాయ ఇంజనీరింగ్ విభాగం విషయ నిపుణుడు (ఎస్ఎంఎస్ వివేక్ కుమార్ ,పాఠశాల ప్రిన్సిపాల్ పి శ్రీవెంకటేశ్వర్, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, రైతులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# గిద్దలూరు అర్బన్ పోలీస్ స్టేషన్ కి లారీ ఓనర్స్ అసోసియేషన్ వారు బ్రీత్ అనలైజర్ బహుకరణ

**నమస్తే హైదరాబాద్ :** గిద్దలూరు పట్టణం..మద్యం తాగి వాహనాలు నడపడం వలన ప్రమాదాలు జరుగుతాయని, అలాంటి ప్రమాదాలకు గురైన వారికి అంగవైకల్యం,కొన్ని సందర్భాలల్లో ప్రాణాపాయం జరిగే అవకాశాలు ఉన్నాయని గిద్దలూరు అర్బన్ సీఐ కే. సురేష్ తెలిపారు. గిద్దలూరు ప్రాంతంలో మద్యం తాగి వాహనాలు నడిపితే చట్ట పరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.అలాగే మద్యం మత్తులో వాహనాలు నడపడం వలన ఎదుట వస్తున్న అమాయకులు కూడా ప్రమాదాలకు గురయ్యే అవకాశాలు ఉన్నాయని ఇటువంటి ఘటనలు జరగకుండా పటిష్టమైన చర్యలు చేపడుతున్నట్టు తెలిపారు. గిద్దలూరు అర్బన్ పోలీస్ వారికి మద్యం తాగి వాహనాలు నడిపే వారిని గుర్తించడానికి తమవంతు సహాయంగా గిద్దలూరు లారీ ఓనర్స్ అసోసియేషన్ వారు నలభై వేల రూపాయలు విలువ చేసే బ్రీత్ అనలైజర్ కిట్టును గిద్దలూరు అర్బన్ సీఐ కే సురేష్ ,కి అందించారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు లారీ ఓనర్స్ అసోసియేషన్ సెక్రటరీ షేక్ రఫీ మరియు కమిటీ సభ్యులు సయ్యద్ భాష,




తలారీ రాజశేఖర్,శ్రీనివాస చౌదరి పాల్గొన్నారు....

# పి.ఎం.ఏ.వై 2.0 ఆంగికార్ పోస్టర్ ఆవిష్కరణ






**నమస్తే హైదరాబాద్ :** ,ప్రధాన మంత్రి ఆవాస్ యోజన (పి.ఎం.ఏ.వై) 2.0 హౌసింగ్ పథకాన్ని ప్రజలకు మరింత చేరువ చేయడం లక్ష్యంగా "ఆంగికార్" పోస్టర్‌ను కావలి మున్సిపాలిటీ కమిషనర్ జి. శ్రావణ్ కుమార్ గురువారం ఘనంగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పి.ఎం.ఏ.వై పథకం కింద అర్హులైన నిరుపేదలకు స్వంత ఇల్లు కల్పించడం కేంద్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని చెప్పారు"ఇల్లు ప్రతి కుటుంబానికి ఒక ఆవశ్యకత. ఆ అవసరాన్ని తీర్చడమే ఈ పథకంతో సాధ్యం అవుతోంది. కావలి పరిధిలో అనేక కుటుంబాలు ఈ పథకం ద్వారా ప్రయోజనం పొందుతున్నాయి" అని ఆయన తెలిపారు.అంతేకాక, ఆంగికార్ పోస్టర్ ద్వారా ప్రజల్లో హౌసింగ్ పథకం గురించి పూర్తి అవగాహన కలుగుతుందని, అర్హులైన వారు తప్పకుండా దరఖాస్తు చేసుకోవాలని పిలుపునిచ్చారు. పథకం అమలులో పారదర్శకత, వేగం కోసం అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ సిబ్బంది, హౌసింగ్ శాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందించాలి..

## విధులలో నిర్లక్ష్యంగా ఉంటే శాఖ పరమైన చర్యలు..

## మండల ప్రత్యేక అధికారి డాక్టర్ సిహెచ్ చెన్నకేశవులు






**నమస్తే హైదరాబాద్** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందించాలని మండల ప్రత్యేక అధికారి, వ లేటివారిపాలెం పశు సంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ సిహెచ్ చెన్నకేశవులు అన్నారు. స్థానిక మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ పోనుగోటి మౌనిక అధ్యక్షతన బుధవారం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండల శాఖ అధికారులు సమర్థులు ఉన్నారని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యాలను సాధించేందుకు సమిష్ట కృషితో పని చేద్దాం అని పిలుపునిచ్చారు. ఇన్చార్జి ఎంపీడీవో నరేంద్ర దేవ్, తాను సచివాలయంలను, తదితర వాటిని తనిఖీ చేస్తామని చెప్పారు. ఆయన ప్రభుత్వ కార్యాలయలలో విధులు పట్ల సిబ్బంది నిర్లక్ష్యం ఉంటే శాఖ పరమైన చర్యలు తీసుకోవడానికి లేఖలను ఆయా శాఖల ఉన్నతధికారులకు పంపిస్తామని పేర్కొన్నారు. జిల్లాలో మండలాన్ని ముందుకు తీసుకుపోవడానికి, ప్రథమ స్థానంలో ఉంచడానికి అధికారుల సహాయ సహకారాలను అందించాలని తెలియజేశారు. ఇన్చార్జ్ ఎంపీడీవో నరేంద్ర దేవ్ మాట్లాడుతూ అధికారులు, సిబ్బంది చిత్తశుద్ధితో విధులను నిర్వహించాలని చెప్పారు. ఎంపీపీ మౌనిక మాట్లాడుతూ అధికారులు సమన్వయంతో పనిచేసినప్పుడే లక్ష్యాలను సాధిస్తామని అన్నారు. ఈ సమావేశంలో పశు వైద్య అధికారి డాక్టర్ ఎస్ సుధాకర్, హౌసింగ్ ఏఈ నాగరాజు, పి హెచ్ సి వైద్యాధికారి శివ సిద్ధప్ప, ఐసిడిఎస్ సిడిపీఓ ఉష, ఏపీఓ దయాసాగర్, ఏపిఎం శ్రీనివాసరావు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు సునీత, రుబీనా, సర్పంచులు, ఎంపిటిసిలు, గ్రామ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.


# మహిళలను ఆరోగ్యవంతులుగా చేయడమే లక్ష్యం: సిడిపిఓ ఝూన్సీ




**నమస్తే హైదరాబాద్ :** నీలకంఠాపురం గ్రామంలో గురువారం పోషణ మహా పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ ఝూన్సీ పాల్గొని మాట్లాడారు. గర్భిణీలు, బాలింతలు ఏ ఏ పౌష్టికి ఆహారం తీసుకోవాలి అనే దాని గురించి ఆమె వివరించారు. మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబాలు సంతోషంగా ఉంటాయని సిడిపిఓ ఝూన్సీ తెలియజేశారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీలు, బాలింతలు, మరియు చిన్నారులకు పౌష్టికరమైన ఆహారాన్ని అందిస్తున్నట్లు ఆమె చెప్పారు. తమ కార్యకర్తలు ఎప్పటికప్పుడు మహిళల ఆరోగ్య స్థితిగతులను నమోదు చేసుకుంటూ దానికి తగ్గట్టుగా సలహాలు సూచనలు ఇస్తున్నారని ఈ అవకాశాన్ని ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు, బాలింతలు సద్వినియోగం చేసుకోవాలని. గర్భిణీ స్త్రీలు పౌష్టికరమైన ఆహార పదార్థాలు తీసుకుంటేనే పొట్టబోయే బిడ్డలు దృఢంగా ఆరోగ్యవంతంగా పుడతారని సిడిపిఓ ఝూన్సీ తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్లు, కార్యకర్తలు, మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# దేశ ఆర్థిక విప్లవానికి జీఎస్టీ సంస్కరణలు దోహదం: ఎమ్మెల్యే ఏలూరి

- ప్రజలకు ఆర్థిక ప్రగతికి లాభదాయకం
- వైద్య, వ్యవసాయ విద్యా రంగాలకు ఊతం
- పరిశ్రమల అభివృద్ధే ప్రభుత్వాల లక్ష్యం
- సీఎంబాబు సుస్థిర నాయకత్వంతో పరిశ్రమల వరద
- అసెంబ్లీ సమావేశంలో ఎమ్మెల్యే ఏలూరి



**నమస్తే హైదరాబాద్** భారతదేశ ఆర్థిక విప్లవానికి నూతన జీఎస్టీ సంస్కరణలు అద్భుతంగా దోహదపడతాయని, ప్రభుత్వం తీసుకున్న చారిత్రాత్మక సంస్కరణలకు ప్రజలకు, ఆర్థిక ప్రగతికి నాంది పలుకుతుందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. గురువారం అసెంబ్లీ సమావేశం సందర్భంగా ఆయన జీఎస్టీ నూతన సంస్కరణలపై సుదీర్ఘంగా ప్రసంగించారు. నూతన సంస్కరణలతో ప్రజలు, పరిశ్రమలకు, ఆర్థిక వ్యవస్థ పురోగతికి ఉపయోగకరంగా ఉంటుందన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నూతన సంస్కరణలతో పేద మధ్యతరగతి ప్రజలకు పన్నుల భారంలో వెసులుబాటు కలుగుతుందన్నారు. వైద్యం, విద్య,వ్యవసాయ, పరిశ్రమలు రంగాలకు ప్రభుత్వాలు ఊతం ఇచ్చాయన్నారు. నూతన సంస్కరణలతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రస్తుతం కొంత భారమైనప్పటికీ భవిష్యత్తులో మేలు జరుగుతుందన్నారు. 2017లో మొదలైన జిఎస్టి విప్లవం ఒక దేశం ఒకే పన్ను విధానం ద్వారా గతంలో అస్తవ్యస్తంగా ఉన్న పనుల విధానాన్ని సరిచేసి దాదాపు 17 రకాల టాక్స్ మరో ఆరు రకాల సెజ్ లు ఎత్తివేసి ఒకే పన్ను విధానాన్ని తీసుకురావడం జరిగిందన్నారు. గతంలో ఉన్న ఐదు స్లాబ్ లను రెండు స్లాబుల్లోకి తీసుకురావడం జరిగిందన్నారు. 2018లో భారతదేశ జిఎస్టి ఆదాయం 7 లక్షల కోట్లు ఉంటే 2020 నాటికి 12 లక్షలు కోట్లు అయిందన్నారు. తర్వాత ఎట్లా 2024 25 సంవత్సరానికి డబుల్ 24 లక్షల ఆదాయం సమకూరిందన్నారు. గతంలో 65 లక్షల మంది మాత్రమే జీఎస్టీ పరిధిలో ఉన్నారని విస్తృతమైన సరళీకృత విధానం వల్ల జీఎస్టీ పరిధిలోకి కోటిన్నర లక్షల మంది గత ఏడాది వచ్చారన్నారు. ప్రభుత్వాలు సాధారణంగా ఎన్నికల ముందుకానీ.. ప్రభుత్వాలు పన్నులు తగ్గిస్తాయని హామీలుస్తుంటాయని... అధికారంలోకి వచ్చిన ఏడాది తర్వాత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విధానాలను పటిష్టంగా అమలు చేసేందుకు నూతన జీఎస్టీ పాలసీకి రూపకల్పన చేశాయన్నారు. ఇది ఒక గొప్ప చారిత్రాత్మక సంస్కరణలకు నాంది అన్నారు. పేద మధ్యతరగతి వర్గాలకు ప్రజలకు సరైన సౌకర్యాలు కల్పించేందుకు, మెరుగైన వైద్య సేవలు అందించేందుకు హెల్త్ ఇన్సూరెన్స్ ,రైతాంగానికి వ్యవసాయ ఉపకరణాలు పనిముట్లు తక్కువ ధరకు లభ్యం కానున్నాయన్నారు. నాచురల్ ఫార్మింగ్ దిశగా బయో పెస్టిసైడ్స్ వినియోగం ఆర్గానిక్ వినియోగం పెరిగేలా , ప్రతి ఒక్కరికీ విద్య అందుబాటులోకి వచ్చేలా విద్యా వనరులను సమకూరుస్తూ తక్కువ ధరకు వస్తువులు అందేలా ఒక నిర్దిష్ట లక్ష్యంతో ముందుకు వెళ్తూ జిఎస్టి లో సడలింపులు చేశారని పేర్కొన్నారు. దీనిలో భాగంగా పన్నెండు శాతం స్లాబ్ లో ఉన్న 99% వస్తువులు ఐదు శాతం స్లాబ్ లోకి వచ్చాయన్నారు. అలాగే గతంలో 28% స్లాబ్ లో ఉన్న 90 రకాల వస్తువులు ఈరోజు 18 శాతం స్లాబ్ లోకి వచ్చాయని ఎమ్మెల్యే ఏలూరి వివరించారు. ఉదాహరణకు వైద్యరంగంలో 12% స్లాబ్ లో ఉన్న అన్ని రకాల డ్రగ్స్ ఐదు శాతం స్లాబ్ లోకి తీసుకువచ్చారని ఇందులో 33 లైఫ్ సేవింగ్ డ్రగ్స్ 12% స్లాబ్ లో ఉంటే ఈరోజు వాటిని జీరో టాక్స్ పరిధి లోకి తీసుకురావడం జరిగిందన్నారు. ఐదు శాతం టాక్స్ను విధించే మూడు రకాల లైఫ్ సేవింగ్ డ్రగ్స్ ఉదాహరణకు క్యాన్సర్ జబ్బులకు వాడే మందులను జీరో ట్యాక్స్ లోకి తీసుకువచ్చారని ఇది చారిత్రాత్మక నిర్ణయం అని ఎమ్మెల్యే ఏలూరి వెల్లడించారు.

# సూపర్వైజర్ ఇమాంబి ఆధ్వర్యంలో పోషణ మహోత్సవాలు

**నమస్తే హైదరాబాద్ :** పెదకూరపాడు సెక్టార్ పెదకూరపాడు వన్ అంగన్వాడి కేంద్రంలో పోషణ మహోత్సవాలు గురువారం అంగన్వాడి సూపర్వైజర్ పెదా ఇమాంబి ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా ఇమాంబి మాట్లాడుతూ పిల్లలకు మరియు కిశోర బాలికలకు ఎదుగుదల కొలత గురించి వివరించారు అంతేకాకుండా అధిక బరువు ఊబకాయం లేకుండా అందరూ సరైన ఆరోగ్యకరమైన పోషకాహారం తీసుకోవాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్త గుడి తిరుపతమ్మ, పిల్లలు తదితరులు పాల్గొన్నారు



# ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీలో రక్తదాన అమృత మహోత్సవం




**నమస్తే హైదరాబాద్** :రక్తదానం మహాదానం" అన్న మానవతా నినాదంతో ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం బుధవారం ఘనంగా జరిగింది. కేంద్ర ప్రభుత్వం పిలుపు మేరకు దేశవ్యాప్తంగా జరుగుతున్న "రక్తదాన్ అమృత్ మహోత్సవ్ 2.0" లో భాగంగా, కందుకూరు ఏరియా హాస్పిటల్ బ్లడ్ సెంటర్ సహకారంతో ఈ శిబిరం ఏర్పాటు చేయబడింది.ఈ కార్యక్రమానికి ప్రధాన అతిథిగా కాలేజీ కరస్పాండెంట్ డాక్టర్ కె. విజయ్ శ్రీనివాస్ హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ %-% "ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థులు కేవలం చదువులోనే కాకుండా, సమాజ సేవలోనూ ముందుంటారు. రక్తదానం అనేది ప్రాణాలను రక్షించే పవిత్రమైన సేవ. ఇలాంటి కార్యక్రమాల్లో యువత చురుకుగా పాల్గొనడం మా కాలేజీకి గర్వకారణం."అలాగే ఆయన కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా రక్తదాన అమృత్ మహోత్సవాన్ని ప్రారంభించినందుకు ధన్యవాదాలు తెలిపారు. కందుకూరు ఏరియా హాస్పిటల్ వైద్యులు, సిబ్బంది సహకారంతో ఈ శిబిరం విజయవంతంగా నిర్వహించగలిగామని అభినందించారు.ప్రిన్సిపాల్ డాక్టర్ చదలవాడ రవి కుమార్ మాట్లాడుతూ %-% "విద్యార్థులు అకడమిక్ ప్రగతితో పాటు మానవతా విలువల్లోనూ ముందంజలో ఉండాలి. రక్తదాన శిబిరంలో ఇంత పెద్ద సంఖ్యలో పాల్గొనడం సమాజానికి ఆదర్శం" అన్నారు.ఈ కార్యక్రమంలో ఏరియా హాస్పిటల్ వైద్యుడు డాక్టర్ డి. విజయ్ కుమార్ రెడ్డి, సిబ్బంది నర్సులు, ల్యాబ్ టెక్నీషియన్లు, అధ్యాపకులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని రక్తదాన మహోత్సవాన్ని విజయవంతం చేశారు

# సినిమా



## సుమన్ శెట్టి మెడ పట్టుకుని నెట్టేసిన డిమాన్ పవన్.

బిగ్ బాస్ హౌస్ లో మాటలతో పాటు ఆటలూ ముఖ్యమే. బిగ్ బాస్ ఇచ్చిన టాస్కులను కంప్లీట్ చేసినప్పుడే కంటెస్టెంట్స్ కు మంచి మార్కులు పడతాయి. అయితే ఒక్కోసారి ఈ టాస్కులు మరి వయలెంట్ గా ఉంటాయి. కంటెస్టెంట్స్ కూడా మొరటుగా ప్రవర్తిస్తుంటారు. తోటి వారికి ఏమైనా పర్లేదు మనం గెలిస్తే చాలు అన్నట్లు ప్రవర్తిస్తుంటారు. బిగ్ బాస్ ఇచ్చిన కెప్టెన్సీ టాస్క్ లో డిమాన్ పవన్ ఆట తీరు చూస్తే సరిగ్గా ఇలాగే అనిపించింది. టాస్కులో భాగంగా ఓనర్స్, టెనెంట్స్ కు ఒక టైమర్ ఇచ్చారు. వాళ్ల టైం అయిపోయేలోపు పు బిగ్ బాస్ ఒక టాస్క్ ఇస్తూ ఉంటాడు. అది పూర్తి చేస్తే ఒక్క గంట టైం పెరుగుతుంది. అలా చివరి వరకు రెండు టీమ్స్ లో ఎవరి టైం అయితే ఎక్కువగా ఉంటుందో వాళ్లు విజేత. మొదటి టాస్కులో భాగంగా కంటెస్టెంట్స్ కు ఒక పెద్ద చక్రం ఇచ్చాడు బిగ్ బాస్. దాని చివర ఉన్న హ్యాండిల్ ని కేవలం ఒక్క చేత్తో మాత్రమే పట్టుకోవాలి. ఒక టీం సభ్యుడి పక్కన మరో టీం సభ్యుడు నిల్చుకోవాలి. బయట తమ టీం కి సంబంధించిన వాళ్లను మరొకరిని ఉంచుకోవచ్చు. వాళ్లు వచ్చి పక్క టీం వాళ్లను గేమ్ నుంచి తప్పించవచ్చు.

అదే విధంగా గేమ్ ఆడుతున్న వాళ్లు కూడా ఇదే పని చేయవచ్చు. ఈ టాస్క్ లో ఇమ్మానుయేల్, భరణి అదరగొట్టారు. సుమన్ శెట్టి కూడా బాగా ఆడాడు. చివరి వరకు టాస్కును నెట్టుకుని వచ్చాడు. అయితే ఆఖరిలో కామనర్ డిమాన్ పవన్ సుమన్ ను తప్పించేందుకు అతని మెడ పట్టుకుని పక్కకు తోసేశాడు. దీంతో సుమన్ శెట్టి పల్టీలు కొడుతూ పక్కన పడిపోతాడు. ఈ టాస్కులో సుమన్ కు దెబ్బలు కూడా తగిలాయని టాక్. అందుకే అతనిని మెడికల్ రూమ్ కు కూడా పిలిచినట్లు సమాచారం. అయితే డిమాన్ పవన్ కావాలని సుమన్ శెట్టిని తోసేయ్యలేదని కేవలం గేమ్ గెలవాలన్న కుతూహలంతోనే ఇలా చేశాడని అర్థమవుతోంది. అయితే సుమన్ శెట్టి అభిమానులు మాత్రం డిమాన్ పవన్ పై మండిపడుతున్నారు. గేమ్ గెలిచేందుకు మరీ ఇంత మొరటుగా ప్రవర్తించాలా? అంటూ నెగెటివ్ కామెంట్స్ పెడుతున్నారు. ప్రస్తుతం ఈ టాస్క్ కు సంబంధించిన వీడియో నెట్టింట బాగా వైరలవుతోంది.





## అరటి లేదా ఆపిల్.. బరువు తగ్గేందుకు ఏ పండు మంచిది!

బరువు తగ్గాలనుకునే వారు తినే పండ్లలో అరటి, ఆపిల్ అనేవి అగ్రస్థానంలో ఉంటాయి. వేయిట్ లాస్ అవ్వాలనుకున్న చాలా మంది వ్యాయామం తర్వాత లేదా ముందు ఈ పండ్లను తీసుకుంటారు. కానీ బరువు తగ్గడానికి ఏది బాగా సరిపోతుంది? ఫైబర్, యాంటీఆక్సిడెంట్ల నుండి కేలరీలు, చక్కెర వరకు, వాటిలోని పోషకాలను పోల్చి చూశాం. దీన్ని బట్టి మీరు బరువు తగ్గడానికి ఏ పండు ఉత్తమమైనది అనేది పరిశీలిద్దాం.

అరటిపండ్ల ఆరోగ్య ప్రయోజనాలు

అధిక పోటాషియం: అరటి పండులో పొటాషియం సమృద్ధిగా ఉంటుంది. ఇది మీ శరీరానికి సూపర్ హీరో లాంటివి, వాటిలో అధిక పొటాషియం కంటెంట్ ఉండటం వల్ల ద్రవ సమతుల్యతను నియంత్రించడంలో సహాయపడుతుంది, అలాగే మీ గుండెను ఆరోగ్యంగా ఉంచుతుంది. అమెరికన్ హార్ట్ అసోసియేషన్ పరిశోధన ప్రకారం పొటాషియం స్ట్రోక్, హృదయ సంబంధ వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడుతుందని చూపిస్తుంది.

అధిక ఫైబర్: అలాగే అరటిపండ్లలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇవి మిమ్మల్ని క్రమం తప్పకుండా, సంతృప్తికరంగా ఉంచుతాయి. కరిగే, కరగని ఫైబర్ రెండింటితో, అవి ఆరోగ్యకరమైన జీర్ణక్రియకు సహాయపడుతాయి. ఫైబర్ జీర్ణక్రియను నెమ్మదింపజేయడంలో సహాయపడుతుంది, రక్తంలో చక్కెర స్థాయిలలో ఆ ఇబ్బందికరమైన స్పైక్‌లను నివారిస్తుంది.

అరటిపండ్లు ప్రయాణంలో తినడానికి ఉత్తమమైన చిరుతిండి, ఇవి త్వరగా శక్తిని పెంచుకోవడానికి లేదా వ్యాయామం తర్వాత తినడానికి సరైనవి. అంతేకాకుండా, అవి చాలా తక్కువ ధరకే లభిస్తాయి. అలానే ప్రతిచోటా అందుబాటులో ఉంటాయి.

ఆపిల్ వల్ల కలిగే ప్రయోజనాలు


అధిక ఫైబర్: ఆపిల్స్ ఫైబర్ కి పవర్ హౌస్, వీటిని తిన్నప్పుడు ఇవి మీకు కడుపు నిండిన అనుభూతిని కలిగిస్తాయి. జర్నల్ ఆఫ్ న్యూట్రిషన్‌లో ప్రచురితమైన ఒక అధ్యయనం ప్రకారం, ఫైబర్ అధికంగా ఉండే ఆహారం కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో, మొత్తం గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది.

యాంటీఆక్సిడెంట్-రిచ్: ఆపిల్స్‌లో క్వెర్సెటిన్, కాటెచిన్స్ వంటి యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి, ఇవి ఆక్సీకరణ ఒత్తిడి, వాపు నుండి రక్షించడంలో సహాయపడతాయి. ఈ శక్తివంతమైన సమ్మేళనాలు మీ కణాలను రక్షించడంలో కూడా సహాయపడతాయి. అలాగే మొత్తం ఆరోగ్యానికి కూడా ఇవి ఉపయోగపడుతాయి

ఆపిల్స్‌లో ప్రీబయోటిక్ ఫైబర్ ఉంటుంది, ఇది మీ పేగులోని మంచి బ్యాక్టీరియాను పోషిస్తుంది, ఆరోగ్యకరమైన పేగు మైక్రోబయోమ్‌కు దోహదపడుతుంది. ఇది రోగనిరోధక పనితీరు, మొత్తం శ్రేయస్సుకు చాలా అవసరం. రోజుకు ఒక ఆపిల్ తినడం ద్వారా, మీరు మీ పేగు ఆరోగ్యాన్ని మెరుగు పర్చుకోవచ్చు.

బరువు తగ్గడానికి ఏ పండు మంచిది

అరటిపండ్లు, ఆపిల్స్ రెండూ బరువు తగ్గడానికి ప్రయోజనకరంగా ఉంటాయి, కానీ ఆపిల్స్ కొంచెం ప్రయోజనకరంగా ఉండవచ్చు. తక్కువ కేలరీలు, కొంచెం ఎక్కువ ఫైబర్‌తో, ఆపిల్స్ బరువు నిర్వహణకు సహాయపడతాయి. అయితే, అరటిపండ్లు పొటాషియంతో సమృద్ధిగా ఉంటాయి. అలాగే ఆరోగ్యకరమైన జీర్ణక్రియకు దోహదపడుతాయి.



## జామచెట్టుకు గుడికట్టాల్సిందే.

అన్నీ సరిగ్గా జరిగితే జామ చెట్ల నుండి కాలేయ క్యాన్సర్‌కు చికిత్స చేయగల ఔషధాన్ని త్వరలో అభివృద్ధి చేయవచ్చు అంటున్నారు పరిశోధకులు. అవును.. అమెరికాలోని డెలావేర్ విశ్వవిద్యాలయంలోని పరిశోధకులు నిర్వహించిన తాజా అధ్యయనంలో విప్లవాత్మక ఫలితాలను సాధించారు. ఈ పరిశోధన లక్షలాది మంది కాలేయ క్యాన్సర్ రోగులకు కొత్త ఆశను అందించింది. జామ మొక్కల నుండి పొందిన అణువులను ఉపయోగించి కాలేయ క్యాన్సర్‌కు చికిత్స చేయడానికి డెలావేర్ విశ్వవిద్యాలయ పరిశోధకులు ఒక కొత్త పద్ధతిని కనుగొన్నారు. ఈ పరిశోధనకు కెమిస్ట్రీ, బయోకెమిస్ట్రీ విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్ విలియం చెన్ నాయకత్వం వహించారు. అతని బృందం సహజ ఉత్పత్తి మొత్తం సంశ్లేషణ అనే ప్రక్రియను అభివృద్ధి చేసింది. ఈ ప్రక్రియ జామపండు అణువులను తక్కువ ఖర్చుతో, పెద్ద ఎత్తున ప్రయోగశాలలో పునఃసృష్టించడానికి వీలుకల్పిస్తుంది. ఈ పద్ధతి కాలేయ క్యాన్సర్ చికిత్సను చౌకగా, మరింత అందుబాటులోకి తీసుకురావడానికి సహాయపడుతుంది. ప్రస్తుతం, ఈ చికిత్స చాలా ఖరీదైనది. తక్కువ మనుగడ రేటును కలిగి ఉంది.

మందులు ఎలా తయారు చేస్తారు.. ప్రకృతి నుండి తీసుకోబడిన మందులు చాలా కాలంగా ఆధునిక వైద్యాన్ని ప్రభావితం చేస్తున్నాయని నివేదిక పేర్కొంది. ఇందులో భాగంగానే సులభంగా అందుబాటులో ఉన్న రసాయనాలను ఉపయోగించి జామ అణువులను పునఃసృష్టించే సాంకేతికతను అభివృద్ధి చేశారు. ఇది పరిశోధకులు ప్రయోగశాలలో తగినంత పరిమాణంలో ఈ అణువులను ఉత్పత్తి చేయడానికి వీలు కల్పిస్తుంది. దీని వలన వైద్యపరంగా చికిత్సను సులభంగా తీసకోవచ్చు అంటున్నారు.. జామ మొక్క నుండి తక్కువ మొత్తంలో అణువులను తీసుకోవడం ద్వారా, దీనిని సంశ్లేషణ చేసి పెద్ద ఎత్తున ఉత్పత్తి చేయవచ్చు. అనేక చెట్లను నరికివేయవలసిన అవసరం కూడా ఉండదని చెబుతున్నారు.

## వరసగా ఫెయిల్.. భారత జట్టులో చోటు ప్రశ్నార్థకమే.

టీమిండియాలో తిరిగి స్థానం సంపాదించుకోవడానికి ప్రయత్నిస్తున్న బ్యాట్స్‌మెన్ శ్రేయాస్ అయ్యర్ ఫామ్ కోల్పోయి కష్టాలు పడుతున్నాడు. లక్నోలో ఆస్ట్రేలియా-ఎతో జరిగిన మొదటి అనధికారిక టెస్ట్ మ్యాచ్‌లో ఇండియా-ఎ కెప్టెన్ అయిన శ్రేయాస్ అయ్యర్ మళ్లీ జట్టును నిరాశపరిచాడు. ఆస్ట్రేలియా స్పిన్నర్ కోరీ రోచిచియోలీ బౌలింగ్‌లో కేవలం 13 బంతుల్లోనే 8 పరుగులు చేసి అవుటయ్యాడు. ఈ మ్యాచ్‌కు ముందు కూడా దులీప్ ట్రోఫీలో అతను పెద్దగా రాణించలేకపోయాడు.

వరసగా ఫెయిల్ అవుతున్న అయ్యర్

శ్రేయాస్ అయ్యర్ గత మూడు ఇన్నింగ్స్‌లలో పెద్దగా స్కోర్ చేయలేకపోయాడు. దులీప్ ట్రోఫీ 2025లో సెంట్రల్ జోన్‌పై వెస్ట్ జోన్ తరపున ఆడుతూ, మొదటి ఇన్నింగ్స్‌లో 25 పరుగులు, రెండో ఇన్నింగ్స్‌లో కేవలం 12 పరుగులు మాత్రమే చేసి అవుటయ్యాడు. ఈ నిరాశాజనకమైన ఫామ్ ఆస్ట్రేలియా-ఎతో మ్యాచ్‌లోనూ కొనసాగింది. ఇది అతని టీమిండియాలో స్థానంపై ప్రశ్నలు లేవనెత్తుతోంది.

నలుగురు బ్యాట్స్‌మెన్ల మెరుపు ఇన్నింగ్స్‌లు

అయ్యర్ విఫలమైనప్పటికీ.. ఇండియా-ఎ జట్టులోని నలుగురు బ్యాట్స్‌మెన్లు అద్భుతమైన ప్రదర్శన కనబరిచారు. వారు హాఫ్ సెంచరీ సాధించి జట్టుకు బలమైన పునాది వేశారు. వికెట్ కీపర్ బ్యాట్స్‌మెన్ నారాయణ్ జగదీషన్ 113 బంతుల్లో 7 ఫోర్లు, 1 సిక్సర్‌తో 64 పరుగులు చేశాడు. ఓపెనర్ అభిమన్యు ఈశ్వరన్ 44 పరుగులు చేసి, జట్టుకు మంచి ఆరంభం ఇచ్చాడు. సాయి సుదర్శన్ 124 బంతుల్లో 10 ఫోర్ల సహాయంతో 73 పరుగులు సాధించాడు. దేవదత్ పడిక్కల్, ధ్రువ్ జురేల్ కూడా హాఫ్ సెంచరీలు పూర్తి చేసి క్రీజులో నిలిచారు. ఈ అద్భుతమైన ప్రదర్శనతో ఇండియా-ఎ జట్టు స్కోర్ 400 పరుగుల దగ్గరకు చేరుకుంది. మ్యాచ్ జరిగే సమయానికి, భారత్ 4 వికెట్ల నష్టానికి 383 పరుగులు చేసింది.

ఆస్ట్రేలియా-ఎ ఆధిపత్యం

ఈ మ్యాచ్ మొదటి ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియా-ఎ బ్యాట్స్‌మెన్లు ఆధిపత్యం కనబరిచారు. వారు 6 వికెట్ల నష్టానికి 532 పరుగులు చేసి ఇన్నింగ్స్ డిక్లేర్ చేశారు. వారి జట్టులోని ఇద్దరు బ్యాట్స్‌మెన్లు సెంచరీలు సాధించారు. అయినప్పటికీ, ఇండియా-ఎ బ్యాట్స్‌మెన్లు కూడా ధీటుగా బదులిచ్చారు.. కానీ శ్రేయాస్ అయ్యర్ ఫామ్ మాత్రం భారత జట్టుకు ఆందోళన కలిగించే విషయం.



## మీ కక్కుర్తి పాడుగానూ.. ప్లేయర్ల జెర్సీలోనూ అవినీతి.

ఆసియా కప్ 2025లో పాకిస్తాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) మరో కొత్త వివాదంలో చిక్కుకుంది. భారత్తో జరిగిన మ్యాచ్ తర్వాత హ్యాండ్‌షేక్ వివాదంతో ఐసీసీకి ఫిర్యాదు చేసిన పీసీబీ, ఇప్పుడు తమ సొంత మాజీ క్రికెటర్ విమర్శలతో ఇబ్బందుల్లో పడింది. పాకిస్తాన్ మాజీ వికెట్ కీపర్ బ్యాట్స్‌మెన్ అతీక్-ఉజ్-జమాన్, పాకిస్తాన్ ఆటగాళ్ల జెర్సీ క్వాలిటీ చాలా తక్కువగా ఉందని, దీని వెనుక పీసీబీలో ఉన్న అవినీతి ఉందని తీవ్రమైన ఆరోపణలు చేశారు.

మాజీ క్రికెటర్ ఆరోపణలు

అతీక్-ఉజ్-జమాన్ తన ఎక్స్ (గతంలో ట్విట్టర్) ఖాతాలో ఒక పోస్ట్ చేశారు. అందులో "పాకిస్తాన్ ఆటగాళ్లు చెమటలు పట్టేలా తక్కువ క్వాలిటీ గల జెర్సీలు ధరిస్తుండగా, ఇతర జట్ల ఆటగాళ్లు మంచి డ్రై-ఫిట్ జెర్సీలు ధరిస్తున్నారు. టెండర్లు నిపుణులకు కాకుండా.. స్నేహితులకు ఇస్తే ఇలాగే జరుగుతుంది. చెమట కంటే అవినీతి ఎక్కువగా పడుతోంది" అని ఆయన రాశారు. ప్లేయర్లు క్వాలిటీ లేని జెర్సీలు ధరించడం వల్ల అధికంగా చెమట పడుతుందని, అది వారి ప్రదర్శనపై కూడా ప్రభావం చూపుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.

అతీక్-ఉజ్-జమాన్ ఎవరు?

అతీక్-ఉజ్-జమాన్ పాకిస్తాన్ మాజీ క్రికెటర్. అతను పాకిస్తాన్ తరపున ఒక టెస్ట్ మ్యాచ్, మూడు వన్డే మ్యాచ్‌లు ఆడాడు. ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో 69 మ్యాచ్‌లు ఆడి మూడు సెంచరీలతో 2521 పరుగులు సాధించాడు. ప్రస్తుతం అతను జర్మనీ క్రికెట్ జట్టుకు కోచింగ్ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. 2023లో అతనికి ఈ బాధ్యతలు అప్పగించారు.

పాకిస్తాన్ వివాదాల పరంపర

ఆసియా కప్‌లో పాకిస్తాన్ తన ఆట కంటే వివాదాల కారణంగానే ఎక్కువగా చర్చల్లో నిలుస్తోంది. ఇటీవల భారత్తో జరిగిన మ్యాచ్ తర్వాత హ్యాండ్‌షేక్ వివాదాన్ని ఐసీసీ వరకు తీసుకెళ్లింది. మ్యాచ్ రెఫరీని తొలగించాలని డిమాండ్ చేసింది. కానీ ఐసీసీ అందుకు నిరాకరించడంతో, పాకిస్తాన్ బెదిరింపులు కూడా పనిచేయలేదు. ప్రస్తుతం పాకిస్తాన్ జట్టు సూపర్-4లో అడుగుపెట్టింది. సెప్టెంబర్ 21న సూపర్-4 మ్యాచ్‌లో మళ్లీ భారత్‌తో తలపడనుంది. ఈ నేపథ్యంలో మాజీ క్రికెటర్ చేసిన ఈ కొత్త ఆరోపణలు పాక్ క్రికెట్‌కు మరో తలనొప్పిని తెచ్చిపెట్టాయి.




Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..